أحكام وآداب إسلامية - تلغو

# ఇస్లామీయ

# సంస్కారాలు - ఆదేశాలు



شعبة توعية الجاليات بالزلفي

51

# أحكام وآداب إسلامية

أعده وترجمه للغة التلغو

**شعبة توعية الجاليات في الزلفي**

الطبعة الثالثة: ٦/١٤٢٧


ح **شعبة توعية الجاليات بالزلفي**

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر

شعبة توعية الجاليات بالزلفي

أحكام وآداب إسلامية - الزلفي، ١٤٢٧هـ

٦٠ ص ؛ ١٢×١٧ سم

ردمك: ٩-٤٧-٨١٣-٩٩٦٠

(النص باللغة التلغو)

١- الإسلام -مبادئ عامة ٢-الصلاة أ- العنوان

ديوي ٢١١ ١٩/٤٠٧٦

رقم الايداع: ١٩/٤٠٧٦

ردمك: ٩-٤٧-٨١٣-٩٩٦٠

الصف والإخراج : **شعبة توعية الجاليات بالزلفي**

# విశయసూచిక


| | | |
|---|---|---|
| 1 | ఇఖ్లాస్ | 5 |
| 2 | షిర్క్ భయంకరం మరియు తౌహీద్ ఘనత | 7 |
| 3 | రియా (ప్రదర్శనాబుద్ధి) చిన్న షిర్క్ | 10 |
| 4 | దుఆ | 12 |
| 5 | విద్య | 14 |
| 6 | మంచిని బోధించడం - చెడును ఖండించడం | 17 |
| 7 | మంచిని ఆజ్ఞాపించే, చెడును ఖండించే పద్ధతులు | 19 |
| 8 | తల్లిదండ్రుల సేవ | 20 |
| 9 | సద్వర్తన | 23 |
| 10 | సౌమ్యం, మృదువైఖరి | 25 |
| 11 | కరుణ | 26 |
| 12 | జుల్మ్ (అన్యాయం, దౌర్జన్యం) నిషిద్ధం | 27 |
| 13 | ముస్లిమును విధించడం నిషిద్ధం | 29 |
| 14 | ముస్లింపై మరొక ముస్లిం హక్కులు | 30 |
| 15 | ఇరుగు పొరుగు వారి హక్కులు | 32 |
| 16 | నాలుక భయంకరాలు | 34 |
| 17 | పరోక్ష నింద నిషిద్ధం | 36 |
| 18 | సత్యం ఘనత, అసత్యం నుండి హెచ్చరిక | 38 |
| 19 | తౌబా (పశ్చాత్తాపం) | 40 |
| - | తౌబా నియమాలు | 42 |
| 20 | సలాం | 43 |
| 21 | భోజనం చేయు పద్ధతులు | 45 |
| 22 | మలమూత్ర విసర్జన పద్ధతులు | 46 |

| | | |
|---|---|---|
| 23 | తుమ్ము, ఆవలింపు | 48 |
| 24 | కుక్కను పెంచడం | 49 |
| 25 | అల్లాహ్ యొక్క జిక్ర్ (స్మరణ) | 50 |
| - | కొన్ని దుఆలు | 52 |
| A | పడుకునే ముందు | 52 |
| B | నిద్ర నుండి మేల్కొని | 52 |
| C | వాహనము ఎక్కినప్పుడు | 52 |
| D | గమ్యస్థానం చేరుకున్నప్పుడు | 53 |
| E | వుజూకు ముందు | 53 |
| F | వుజూ తర్వాత | 53 |
| G | ఇంటి నుండి వెళ్ళినప్పుడు | 53 |
| H | ఇంట్లో ప్రవేశించినప్పుడు | 54 |
| I | ప్రవక్త ﷺ పై దరూద్ | 54 |
| J | ఉదయం | 55 |
| K | సాయంకాలం | 55 |
| 26 | స్నేహం | 55 |
| 27 | ఓపిక, సహనం | 58 |


ﷺ :- సల్లల్లాహు అలైహి వసల్లం చదవాలి.

:- రజియల్లాహు అన్హు

:- రజియల్లాహు అన్హుమా

:- రజియల్లాహు అన్హా

# احكام و آداب إسلامية

# ఇస్లామీయ సంస్కారాలు - ఆదేశాలు

## 1. ఇఖ్లాస్

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ وَمَآ أُمِرُوٓا۟ إِلَّا لِيَعْبُدُوا۟ ٱللَّهَ مُخْلِصِينَ لَهُ ٱلدِّينَ ﴾ (البينة 5)

**﴿వారు అల్లాహ్ కు దాస్యం చెయ్యాలని, పూర్తి ఏకాగ్రతతో తమ ధర్మాన్ని ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని మాత్రమే ఆదేశించటం జరిగింది﴾.** (బయ్యినహ్ 98: 5).

﴿ قُلِ ٱللَّهَ أَعْبُدُ مُخْلِصًا لَّهُۥ دِينِى ﴾ (الزمر 14)

**﴿నేను మాత్రం నా ధర్మాన్ని అల్లాహ్ కే ప్రత్యేకించి, ఆయనకు మాత్రమే దాస్యం చేస్తాను అని చెప్పండి﴾.** (జుమర్ 39: 14).

﴿ قُلْ إِن تُخْفُوا۟ مَا فِى صُدُورِكُمْ أَوْ تُبْدُوهُ يَعْلَمْهُ ٱللَّهُ ﴾ (آل عمران 29)

**﴿ప్రవక్తా! ప్రజలను ఇలా హెచ్చరించు: మీ మనస్సులలో ఉన్నదంతా మీరు దాచినా లేక బహిర్గతం చేసినా అల్లాహ్ కు తెలుసు﴾.** (ఆలె ఇమ్రాన్ 3: 29).

﴿ إِنَّ ٱللَّهَ لَا يَخْفَىٰ عَلَيْهِ شَىْءٌ فِى ٱلْأَرْضِ وَلَا فِى ٱلسَّمَآءِ ﴾ (آل عمران 5)

**﴿భూమ్యాకాశాలలో ఏ వస్తువూ అల్లాహ్ కు గోప్యంగా లేదు﴾.** (ఆలె ఇమ్రాన్ 3: 5).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رضي الله عنه قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (إِنَّمَا الأَعْمَالُ بِالنِّيَّاتِ وَإِنَّمَا لِكُلِّ امْرِئٍ مَا نَوَى).

"కర్మలు మనో సంకల్పంపై ఆధారపడి ఉంటాయి. ఎవరు ఏ సంకల్పం చేస్తారో వారికి అదే ప్రాప్తమవుతుంది". ఉమర్ బిన్ ఖత్తాబ్ ﵁ ఉల్లేఖనం. (బుఖారి 1, ముస్లిం 1907).

عَنْ أَبِي هُرَيْرَةَ ﵁ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (أَسْعَدُ النَّاسِ بِشَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ خَالِصًا مِنْ قَلْبِهِ).

"ఎవరయితే పరిపూర్ణ చిత్తశుద్ధితో లాఇలాహ ఇల్లల్లాహ్ అనే సద్వచనాన్ని పలుకుతారో వారే ప్రళయదినాన నా సిఫారసుకు అర్హులవుతారు". అబూ హురైర ﵁ ఉల్లేఖనం. (బుఖారి 99).

عَنْ أَبِي هُرَيْرَةَ ﵁ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (إِنَّ اللهَ لَا يَنْظُرُ إِلَى صُوَرِكُمْ وَأَمْوَالِكُمْ وَلَكِنْ يَنْظُرُ إِلَى قُلُوبِكُمْ وَأَعْمَالِكُمْ).

"అల్లాహ్ మీ రూపురేఖల్ని, ధనసంపదలను చూడడు. మీ అంతర్యాలను మీ ఆచరణలను చూస్తాడు". అబూ హురైర ﵁ ఉల్లేఖనం. (ముస్లిం 2564).

عَنْ أَبِي ذَرٍّ ﵁ قَالَ: قَالَ لِي رَسُولُ الله ﷺ: (اتَّقِ الله حَيْثُمَا كُنْتَ وَأَتْبِعِ السَّيِّئَةَ الْحَسَنَةَ تَمْحُهَا وَخَالِقِ النَّاسَ بِخُلُقٍ حَسَنٍ).

"ఎక్కడ ఉన్నా అల్లాహ్ తో భయపడు. పాపము జరిగిన వెంటనే పుణ్యము చెయ్యి. అందువలన పాపము తుడ్చుక పోవును. ప్రజల ఎడల సద్వర్తనతో మెలుగు". అబూ జర్ర్ ﵁ ఉల్లేఖనం. (తిర్మిజి 1987).

**విశేషాలు:**

1- సత్కార్యాల అంగీకరణకు చిత్తవైఖరి, సంకల్పశుద్ధి చాలా ముఖ్యము. పుణ్యఫలితాల రెట్టింపు కూడా దానిపై ఆధారపడి ఉంది.

2- అల్లాహ్ షిర్క్ కు చాలా అతీతుడు. ఆయన ప్రసన్నత పొందడానికి మాత్రం చేయబడిన సత్కార్యాన్ని తప్ప దేనినీ అంగీకరించడు. ఒక హదీసులో అల్లాహ్ ఇలా చెప్పినట్లు ప్రవక్త ﷺ తెలిపారు:

أَنَا أَغْنَى الشُّرَكَاءِ عَنْ الشِّرْكِ مَنْ عَمِلَ عَمَلًا أَشْرَكَ فِيهِ مَعِي غَيْرِي تَرَكْتُهُ وَشِرْكَهُ

"ఇతర సహవర్తులకంటే అధికంగా నేనే షిర్క్ కు అతీతుణ్ణి, ఎవరైనా ఒక పని **చేసి, అందులో నాతో ఇతరుల్ని సాటి కల్పుతాడో నేను అతణ్ని, అతని ఆ పనిని స్వీకరించను**". అబూ హురైర ﷺ ఉల్లేఖనం. (ముస్లిం 2985).

3- భూమ్యాకాశాల్లో ఏ వస్తువూ అల్లాహ్ కు మరుగు లేదు గనక ఎల్లప్పుడూ ఆయనతో భయపడాలి. ప్రతీ క్షణం ఆయన మనల్ని చూస్తూ ఉన్నాడు.

## 2. షిర్క్ భయంకరము మరియు తౌహీద్ ఘనత

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ إِنَّ ٱلشِّرْكَ لَظُلْمٌ عَظِيمٌ ﴾ (لقمان 13)

﴿ఇతరులను అల్లాహ్ కు భాగస్వాములుగా చేర్చటం పరమదుర్మార్గం﴾. (లుఖ్మాన్ 31: 13).

﴿ إِنَّ ٱللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِۦ وَيَغْفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن يَشَآءُ ﴾ (النساء 48)

﴿అల్లాహ్ క్షమించనిది కేవలం షిర్క్ మాత్రమే. అది తప్ప ఏ పాపాన్ని అయినా ఆయన తాను ఇష్టపడిన వారికొరకు క్షమిస్తాడు﴾. (నిసా 4: 48).

﴿ وَلَقَدْ أُوحِيَ إِلَيْكَ وَإِلَى ٱلَّذِينَ مِن قَبْلِكَ لَئِنْ أَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُونَنَّ مِنَ ٱلْخَٰسِرِينَ ﴾ (الزمر 65)

﴾నీ వద్దకూ, నీకు పూర్వం గతించిన ప్రవక్తల వద్దకూ ఇలా వహీ పంపబడింది. "ఒకవేళ మీరు షిర్క్ (బహుదైవారాధన) చేస్తే, మీ కర్మలన్నీ వ్యర్థమైపోతాయి; మీరు నష్టానికి గురి అవుతారు."﴿. (జుమర్ 39: 65).

﴾ وَمَا خَلَقْتُ ٱلْجِنَّ وَٱلْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ﴿ (الذاريات 56)

﴾నేను మానవులను, జిన్నాతులను కేవలం నన్ను ఆరాధించుటకే పుట్టించాను﴿. (జారియాత్ 51: 56).

﴾ وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ ٱعْبُدُوا۟ ٱللَّهَ وَٱجْتَنِبُوا۟ ٱلطَّٰغُوتَ ﴿ (النحل 36)

﴾మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా అందరికీ ఇలా హెచ్చరిక చేశాము: "అల్లాహ్ ను ఆరాధించండి. మిథ్యాదైవాల ఆరాధనకు దూరంగా ఉండండి"﴿. (నహ్ల్ 16: 36).

ప్రవక్త ﷺ సూక్తులు:

عَنْ جَابِرِ بْنِ عَبْدِ الله ؓ قَالَ: سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: (مَنْ لَقِيَ اللهَ لَا يُشْرِكُ بِهِ شَيْئًا دَخَلَ الْجَنَّةَ وَمَنْ لَقِيَهُ يُشْرِكُ بِهِ دَخَلَ النَّارَ).

"ఏ వ్యక్తి అల్లాహ్ కు సహవర్తులు కల్పించకుండా అల్లాహ్ ను కలుసు కుంటాడో అతడు స్వర్గంలో ప్రవేశిస్తాడు. ఏ వ్యక్తి అల్లాహ్ కు సహవర్తులు కల్పించి కలుసుకుంటాడో అతడు అగ్నిలో ప్రవేశిస్తాడు". జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఉల్లేఖనం. (ముస్లిం 93).

عَنْ أَبِي هُرَيْرَةَ ؓ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (اجْتَنِبُوا السَّبْعَ الْمُوبِقَاتِ) قَالُوا: يَا رَسُولَ الله! وَمَا هُنَّ؟ قَالَ: (الشِّرْكُ بِالله ....).

"వినాశనానికి గురి చేసే ఏడు విషయాల నుండి దూరముండండి" అని ప్రవక్త బోధించగా, అవేమిటి? ప్రవక్తా అని సహచరులు అడగగా, **"అల్లాహ్ తో సాటి కల్పించడం"** అని ప్రవక్త బదులిచ్చారు. అబూ హురైర ఉల్లేఖనం. (బుఖారి 2767, ముస్లిం 89).

عَنْ مُعَاذِ بْنِ جَبَلٍ ﷺ قَالَ: كُنْتُ رِدْفَ رَسُولِ الله ﷺ عَلَى حِمَارٍ يُقَالُ لَهُ: عُفَيْرٌ قَالَ: فَقَالَ: (يَا مُعَاذُ تَدْرِي مَا حَقُّ الله عَلَى الْعِبَادِ وَمَا حَقُّ الْعِبَادِ عَلَى الله) قَالَ: قُلْتُ: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ قَالَ: (فَإِنَّ حَقَّ الله عَلَى الْعِبَادِ أَنْ يَعْبُدُوا اللهَ وَلَا يُشْرِكُوا بِهِ شَيْئًا وَحَقُّ الْعِبَادِ عَلَى الله عَزَّ وَجَلَّ أَنْ لَا يُعَذِّبَ مَنْ لَا يُشْرِكُ بِهِ شَيْئًا).

ముఆజ్ బిన్ జబల్ ఉల్లేఖనం ప్రకారం, నేను ప్రవక్త వెనక గాడిదపై కూర్చోని ఉన్నాను. దాన్ని ఉఫైర్ అని అనేవారు. ఒకసారి ఆయన **"ఓ ముఆజ్ అల్లాహ్ కు దాసులపై ఉన్న హక్కు ఏమిటో మరియు అల్లాహ్ ను ఆరాధించే దాసులకు అల్లాహ్ పై ఉన్న హక్కు ఏమిటో నీకు తెలుసా?** అని అడిగారు. 'అల్లాహ్ కు ఆయన ప్రవక్తకే బాగా తెలుసు' అని నేను బదులిచ్చాను. దానికి ప్రవక్త మహానీయులు ఇలా సెలవిచ్చారు: **"అల్లాహ్ కు దాసులపై ఉన్న హక్కు ఏమిటంటే; వారు ఆయన్నే ఆరాధించాలి. ఈ ఆరాధనలో ఆయనకు మరెవ్వరినీ భాగస్వామిగా నిలబెట్టవద్దు. మరియు దాసులకు అల్లాహ్ పై ఉన్న హక్కు ఏమిటంటే ఆయన వారిని శిక్షించకుండా ఉండాలి.** (ముస్లిం 30, బుఖారి 2856).

**విశేషాలు:**

1- షిర్క్ చాలా ఘోరమైన పాపం. తౌబా చేయనిదే ఇతర పాపాల తీరు అల్లాహ్ తనిష్టముతో క్షమించడు. తప్పనిసరిగా తౌబా చేయాలి.

2- షిర్క్ పై చనిపోయినవాని సత్కార్యాలు వ్యర్థమగును. మరియు అతడు శాశ్వతంగా నరకములో ఉండుటకు అది కారణమగును.

3- తౌహీద్ ఘనత ఎలా ఉంది చూడండి, అల్లాహ్ జిన్నాతులను, మానవులను దాని కొరకే పుట్టించాడు. మరియు నరకము నుండి రక్షింపబడి స్వర్గములో ప్రవేశించడానికి అది గొప్ప కారణము.

## 3. రియా (ప్రదర్శనాబుద్ధి) చిన్న షిర్క్

**అల్లాహ్ ఆదేశం:**

﴿ فَوَيْلٌ لِّلْمُصَلِّينَ ۝ ٱلَّذِينَ هُمْ عَن صَلَاتِهِمْ سَاهُونَ ۝ ٱلَّذِينَ هُمْ يُرَآءُونَ ۝ وَيَمْنَعُونَ ٱلْمَاعُونَ ۝ ﴾ (الماعون 4-7)

**﴾తమ నమాజుల పట్ల అశ్రద్ధ వహించేవారు, ప్రదర్శనా బుద్ధితో వ్యవహరించేవారు, వాడుకునే మామూలు వస్తువులను (ప్రజలకు) ఇవ్వటానికి వెనుకాడేవారు సర్వనాశనమవుతారు﴿**. (మాఊన్ 107: 4-7).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي سَعْدِ بْنِ أَبِي فَضَالَةَ الْأَنْصَارِيِّ ﷺ وَكَانَ مِنَ الصَّحَابَةِ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (إِذَا جَمَعَ اللهُ النَّاسَ يَوْمَ الْقِيَامَةِ لِيَوْمٍ لَا رَيْبَ فِيهِ نَادَى مُنَادٍ مَنْ كَانَ أَشْرَكَ فِي عَمَلٍ عَمِلَهُ للهِ أَحَدًا فَلْيَطْلُبْ ثَوَابَهُ مِنْ عِنْدِ غَيْرِ اللهِ فَإِنَّ اللهَ أَغْنَى الشُّرَكَاءِ عَنْ الشِّرْكِ).

"ఏలాంటి సందేహము లేనట్టి తీర్పు దినాన అల్లాహ్ పూర్వీకులను, వెనకటి వారిని సమూహ పరిచినప్పుడు, ఒక సాటింపు చేయువాడు ఇలా సాటింపు చేస్తాడు: ఎవడు తను చేసిన సత్కార్యములలో అల్లాహ్ తో ఇతరులను సాటి

**కల్పించాడో, అతడు పుణ్యఫలితాన్ని వారితోనే పొందాలి. అల్లాహ్ ఇతర సహవర్తులకంటే అధికంగా షిర్క్ కు అతీతుడు".** అబూ సఅద్ బిన్ ఫజాల అన్సారి ఉల్లేఖనం. (తిర్మిజి 3154, ఇబ్ను మాజ 4203).

**عَنْ أَبِي سَعِيدٍ الخدري ﷺ قَالَ: خَرَجَ عَلَيْنَا رَسُولُ الله ﷺ وَنَحْنُ نَتَذَاكَرُ الْمَسِيحَ الدَّجَّالَ فَقَالَ: (أَلَا أُخْبِرُكُمْ بِمَا هُوَ أَخْوَفُ عَلَيْكُمْ عِنْدِي مِنَ الْمَسِيحِ الدَّجَّالِ) قَالَ: قُلْنَا: بَلَى فَقَالَ: (الشِّرْكُ الْخَفِيُّ أَنْ يَقُومَ الرَّجُلُ يُصَلِّي فَيُزَيِّنُ صَلَاتَهُ لِمَا يَرَى مِنْ نَظَرِ رَجُلٍ).**

**"మేము మసీహుద్దజ్జాల్ విషయము చర్చించుకోగా ప్రవక్త ﷺ వచ్చి, మసీహుద్దజ్జాల్ కంటే భయంకరమైన విషయము తెలుపనా?"** అని ప్రశ్నిస్తే, తప్పక తెలుపండని మేము విన్నవించుకోగా, **"గుప్తమైన షిర్క్" అదేమనగా: ఒక వ్యక్తి నమాజు చేయుటకు నిలబడతాడు, అయితే చూసేవారు మెచ్చుకోవాలని అలంకరిస్తూ నమాజు చేస్తాడు.** (అలా స్తుతించబడటానికి, చూచినవారు మెచ్చుకోవాలనే ఉద్దేశముతో నమాజు చేయడం గుప్తమైన షిర్క్) అని ప్రవక్త ﷺ విశదపరిచారు. అబూ సఈద్ ఖుద్రీ ఉల్లేఖనం. (ఇబ్ను మాజ 4204).

**విశేషాలు:**

1- ప్రదర్శనాబుద్ధి చాలా భయంకరమైనది, దాని గురించి చాలా కఠినంగా హెచ్చరించబడింది. ఈ దుర్గుణముగలవారికి కఠిన శిక్ష ఉంది.

2- ఒక వ్యక్తి ప్రదర్శనాబుద్ధికి గురి అవుతాడు కాని అది అతనికి తెలియకపోవచ్చు.

3- ప్రదర్శనాబుద్ధితో కూడిన పనులు అంగీకరింపబడవు, రద్దు చేయబడతాయి.

# 4. దుఆ

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ وَقَالَ رَبُّكُمُ ٱدْعُونِىٓ أَسْتَجِبْ لَكُمْ ﴾ (غافر 60)

**﴿నీ ప్రభువు ఇలా అంటున్నాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను"﴾**. (మోమిన్ 40: 60).

﴿ وَإِذَا سَأَلَكَ عِبَادِى عَنِّى فَإِنِّى قَرِيبٌ ۖ أُجِيبُ دَعْوَةَ ٱلدَّاعِ إِذَا دَعَانِ ﴾ (البقرة 186)

**﴿నా దాసులు నన్ను గురించి నిన్ను అడిగితే, నేను వారికి అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపును వింటాను, సమాధానం పలుకుతాను అనీ ఓ ప్రవక్తా నీవు వారికి తెలుపు﴾**. (బఖర 2: 186).

﴿ ٱدْعُوا۟ رَبَّكُمْ تَضَرُّعًا وَخُفْيَةً ۚ إِنَّهُۥ لَا يُحِبُّ ٱلْمُعْتَدِينَ ﴾ (الأعراف 55)

**﴿మీ ప్రభువును వేడుకోండి. విలపిస్తూనూ, గోప్యంగానూ. నిశ్చయంగా ఆయన మితిమీరి మెలిగేవారిని ప్రేమించడు﴾**. (ఆరాఫ్ 7: 55).

**ప్రవక్త ﷺ సూక్తులు**

عَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (الدُّعَاءُ هُوَ الْعِبَادَةُ).

**"దుఆ కూడా ప్రార్థనే"**. నొమాన్ బిన్ బషీర్ ఉల్లేఖనం. (తిర్మిజి 3372).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (أَقْرَبُ مَا يَكُونُ الْعَبْدُ مِنْ رَبِّهِ وَهُوَ سَاجِدٌ فَأَكْثِرُوا الدُّعَاءَ).

"భక్తునికి సజ్దాలోనే అల్లాహ్ సామీప్యం ప్రాప్తమవుతుంది. కాన మీరు సజ్దాలో ఎక్కువ దుఆ చేయండి". అబూ హురైర ఉల్లేఖనం. (ముస్లిం 482).

عَنْ عَائِشَةَ ﵂ قَالَتْ: (كَانَ رَسُولُ اللهِ ﷺ يَسْتَحِبُّ الْجَوَامِعَ مِنَ الدُّعَاءِ وَيَدَعُ مَا سِوَى ذَلِكَ).

"ప్రవక్త ﷺ తక్కువ పదాలలో ఎక్కువ భావం గల దుఆలు చేయుటమంటే చాలా ఇష్టపడేవారు" అని ఆయిషా రజియల్లాహు అన్హా చెప్పారు. (అబూ దావూద్ 1482).

عَنْ أَبِي سَعِيدٍ ﵁ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (مَا مِنْ مُسْلِمٍ يَدْعُو بِدَعْوَةٍ لَيْسَ فِيهَا إِثْمٌ وَلَا قَطِيعَةُ رَحِمٍ إِلَّا أَعْطَاهُ اللهُ بِهَا إِحْدَى ثَلَاثٍ إِمَّا أَنْ تُعَجَّلَ لَهُ دَعْوَتُهُ وَإِمَّا أَنْ يَدَّخِرَهَا لَهُ فِي الْآخِرَةِ وَإِمَّا أَنْ يَصْرِفَ عَنْهُ مِنَ السُّوءِ مِثْلَهَا) قَالُوا: إِذًا نُكْثِرُ قَالَ: (اللهُ أَكْثَرُ).

"ఎవరైనా ముస్లిం ఏదైనా దుఆ చేసినప్పుడు అల్లాహ్ అతనికి దానికి బదులుగా మూడిట్లో ఏదైనా ఒకటి ప్రసాదిస్తాడు. - కాని పాపం మరియు బంధుత్వ తెగతెంపులు కోరవద్దు -. 1. దుఆలో కోరుకున్నది వెంటనే లభించవచ్చు. లేదా 2. ప్రళయం వరకు దాన్ని అతని కొరకు భద్రపరుస్తాడు. లేదా 3. దానికి తగిన పరిణామంలో అతనిపై ఉన్న ఏదైనా ఆపదను దూరం చేస్తాడు". అప్పుడు సహచరులన్నారు: అలాంటప్పుడు మేము దుఆ అధికంగా చేస్తాము అని, దానికి బదులుగా ప్రవక్త ﷺ చెప్పారు: "అల్లాహ్ కూడా అధికంగా ప్రసాదించేవాడున్నాడు" అని. (అహ్మద్ 3/18).

عَن أَبِي الدَّرداء ﵁ قال: قال النَّبِيُّ ﷺ: (دَعْوَةُ الْمَرْءِ الْمُسْلِمِ لِأَخِيهِ بِظَهْرِ الْغَيْبِ مُسْتَجَابَةٌ عِنْدَ رَأْسِهِ مَلَكٌ مُوَكَّلٌ كُلَّمَا دَعَا لِأَخِيهِ بِخَيْرٍ قَالَ الْمَلَكُ الْمُوَكَّلُ بِهِ آمِينَ وَلَكَ بِمِثْلٍ).

**"ముస్లిం వ్యక్తి యొక్క దుఆ తన దూరమున్న సోదరుని పట్ల అంగీకరింపబడును. అప్పుడు అతని తలకడన ఒక దైవదూత ఉంటాడు, ఆ వ్యక్తి తన సోదరుని కొరకు దుఆ చేసినపుడల్లా ఆ దూత ఆమీన్ అంటూ నీకు కూడా ఈ మేలు కలుగుగాకా అని దీవిస్తాడు".** అబుద్దర్దా ఉల్లేఖనం. (ముస్లిం 2733).

**విశేషాలు:**

1- దుఆ ఆరాధన. కాబట్టి అల్లాహ్ దప్ప ఇతరులతో దుఆ చేయరాదు. అల్లాహ్ తో వేడుకునేవాటిని ఇతరులతో వేడుకునేవాడు షిర్క్ చేసినవాడవుతాడు. దుఆ స్థానం చాలా గొప్పదన్న విషయం తెలుసుకో! ఎలా అనగా ప్రవక్త దాన్ని ఆరాధన అని అన్నారు. అనగా ఆరాధన యొక్క గొప్ప అంశము.

2- దుఆ శబ్దముతో గాకుండా మెల్లగా చేయడం మంచిది. తక్కువ పదములో ఎక్కువ భావం గల దుఆ చేయుట చాలా మంచిది.

3- ఏ మనిషి కూడా తనకు తాను, తన సంపద మరియు సంతానాన్ని శపించవద్దు.

4- ముస్లిం సోదరుల గురించి వారి వెనక దుఆ చెయ్యడం పుణ్యకార్యం.

5- కోరినది లభించడమే దుఆ అంగీకరించబడినట్లు కాదు. అతనికి దాపురమయ్యే కీడు ఆ దుఆ ద్వారా దూరము కావచ్చు. లేదా పరలోక దినము వరకు భద్రపరచి అంతకన్నా ఎక్కువ అవసరముగల ఫలితము లభించవచ్చు.

6- నిషిద్ధ సంపాదన యొక్క తిండి మరియు వస్త్రములు ధరించడము దుఆ అంగీకారాణికి ఆటంకముగా ఉండును.

# 5. విద్య

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ قُلْ هَلْ يَسْتَوِى ٱلَّذِينَ يَعْلَمُونَ وَٱلَّذِينَ لَا يَعْلَمُونَ ﴾ (الزمر 9)

﴿వీరిని అడుగు, తెలిసిన వారూ, తెలియని వారూ ఇద్దరూ ఎప్పుడైనా సమానులు కాగలరా?﴾. (జుమర్ 39: 9).

﴿ يَرْفَعِ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُوا۟ مِنكُمْ وَٱلَّذِينَ أُوتُوا۟ ٱلْعِلْمَ دَرَجَٰتٍ ﴾ (المجادلة 11)

﴿మీలో విశ్వసించినవారికి, జ్ఞానం ప్రసాదించబడిన వారికి అల్లాహ్ ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాడు﴾. (ముజాదల 58: 11).

﴿ وَقُل رَّبِّ زِدْنِى عِلْمًا ﴾ (طه 114)

﴿ఇలా ప్రార్థించు, "ఓ ప్రభువా! నాకు మరింత జ్ఞానం ప్రసాదించు"﴾. (తాహా 20: 11).

﴿ إِنَّمَا يَخْشَى ٱللَّهَ مِنْ عِبَادِهِ ٱلْعُلَمَٰٓؤُا۟ ﴾ (فاطر 28)

﴿అల్లాహ్ దాసులలో జ్ఞానులు మాత్రమే ఆయనకు భయపడతారు﴾. (ఫాతిర్ 35:28).

ప్రవక్త ﷺ సూక్తులు:

عن مُعَاوِيَةَ ﷺ قَالَ: سَمِعْتُ النَّبِيَّ ﷺ يَقُولُ: (مَنْ يُرِدِ اللهُ بِهِ خَيْرًا يُفَقِّهْهُ فِي الدِّينِ).

"అల్లాహ్ ఎవరిని గూర్చి మేలు కోరుతాడో వారికే ధర్మజ్ఞానం నొసంగుతాడు". ముఆవియ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం. (బుఖారి 71, ముస్లిం 1037).

عَنْ مُعَاذِ بْنِ أَنَسٍ ﷺ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (مَنْ عَلَّمَ عِلْمًا فَلَهُ أَجْرُ مَنْ عَمِلَ بِهِ لَا يَنْقُصُ مِنْ أَجْرِ الْعَامِلِ).

"విద్య నేర్పించువారికి, దానిపై ఆచరించేవారంత పుణ్యం లభించును. అయితే ఆచరించేవారి పుణ్యాల్లో ఏ మాత్రం కొరత జరగదు". ముఆజ్ బిన్ అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం. (ఇబ్ను మాజ 240).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (إِذَا مَاتَ الْإِنْسَانُ انْقَطَعَ عَنْهُ عَمَلُهُ إِلَّا مِنْ ثَلَاثَةٍ إِلَّا مِنْ صَدَقَةٍ جَارِيَةٍ أَوْ عِلْمٍ يُنْتَفَعُ بِهِ أَوْ وَلَدٍ صَالِحٍ يَدْعُو لَهُ).

"మనిషి చనిపోయినప్పుడు అతని ఆచరణ అంతమయిపోతుంది. అయితే మూడు రకాల ఆచరణలు మటుకు అంతం కావు. వాటి పుణ్యఫలం మనిషి చనిపోయిన తరువాత కూడా అతనికి లభిస్తునే ఉంటుంది. ఒకటి: సదఖయే జారియా. రెండు: ప్రజలకు ఉపయోగపడుతున్న జ్ఞానం. మూడు: అతని కోసం దుఆ చేసే ఉత్తమ సంతానం". అబూ హురైరా ఉల్లేఖనం. (ముస్లిం 1631).

عَنْ سَهْلِ بْنِ سَعْدٍ ﷺ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (فَوَاللهِ لَأَنْ يَهْدِيَ اللهُ بِكَ رَجُلًا وَاحِدًا خَيْرٌ لَكَ مِنْ أَنْ يَكُونَ لَكَ حُمْرُ النَّعَمِ).

"అల్లాహ్ సాక్షిగా! నీ మార్గదర్శముతో ఒక వ్యక్తైనా ఋజుమార్గాన్ని పొందినచో అది నీకు ఎర్ర ఒంటెలకన్నా చాలా ఉత్తమము". సహల్ బిన్ సఅద్ ఉల్లేఖనం. (బుఖారి 3701, ముస్లిం 2406).

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو ﷺ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (بَلِّغُوا عَنِّي وَلَوْ آيَةً).

"నా ఏ ఒక విషయం మీకు తెలిసినా అది ఇతరులకు బోధించండి". అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ఉల్లేఖనం. (బుఖారి 3461).

**విశేషాలు:**

పై ఆయతుల మరియు హదీసుల్లో ఈ క్రింది విషయాలు తెలుస్తున్నవి.

1- విద్య మరియు విద్వాంసుల ఘనత. ధర్మజ్ఞానం లభించడం అల్లాహ్ మేలు కోరాడని భావం. ధర్మ జ్ఞానము నేర్చుకొనుట స్వర్గ ప్రవేశానికొక మార్గం.

2- విద్య నేర్పడం, మంచిని బోధించడం మరియు విద్యను వ్యాపింపజేయడం అది కొంచమైనా, అందులో చాలా పుణ్యముంది. మరియు చనిపోయిన తరువాత కూడా పుణ్యం లభిస్తూ ఉంటుంది.

3- ధర్మ విద్య నేర్చుకొనుట నఫిల్ (అధిక) ప్రార్థనలకన్నా గొప్పది.

4- సంతానము నైతికంగా మంచివారగుటకు ధార్మిక శిక్షణ ఇవ్వాలి.

## 6. మంచిని బోధించడం - చెడును ఖండించడం

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ كُنتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ لِلنَّاسِ تَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنكَرِ وَتُؤْمِنُونَ بِاللَّهِ ﴾ (آل عمران 110)

﴿మీరు సర్వమతస్థులకన్న శ్రేష్ఠులు. మీరు ప్రజల మేలు కొరకు ఏర్పడితిరి. మీరు మంచిని చేయండి అని ఆజ్ఞాపిస్తారు. చెడు నుండి ఆపుతారు. అల్లాహ్ ను విశ్వసిస్తారు﴾. (ఆలె ఇమ్రాన్ 3 : 110).

﴿ وَلْتَكُن مِّنكُمْ أُمَّةٌ يَدْعُونَ إِلَى الْخَيْرِ وَيَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنكَرِ وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿١٠٤﴾ ﴾ (آل عمران 104)

﴿**మీలో మంచి వైపునకు పిలిచేవారూ, మేలు చెయ్యండి అని ఆజ్ఞాపించేవారూ, చెడు నుండి వారించేవారూ కొందరు తప్పకుండా ఉండాలి. ఈ పనిని చేసేవారే సాఫల్యం పొందుతారు**﴾. (ఆలె ఇమ్రాన్ 3: 104).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عن أَبِي سَعِيدٍ الْخُدرِيِّ ؓ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (مَنْ رَأَى

مِنْكُمْ مُنْكَرًا فَلْيُغَيِّرْهُ بِيَدِهِ فَإِنْ لَمْ يَسْتَطِعْ فَبِلِسَانِهِ فَإِنْ لَمْ يَسْتَطِعْ فَبِقَلْبِهِ وَذَلِكَ أَضْعَفُ الْإِيمَانِ).

"మీలోనెవరైనా చెడు చూసినచో చేతి శక్తితో దాని రూపు మార్చాలి. ఆ శక్తి లేనిచో హితబోధ చేసి ఆపాలి. ఆ శక్తి కూడా లేనిచో మనసులో చెడు భావించి దూరముండాలి. ఇది విశ్వాసము యొక్క చివరి మెట్టు". అబూ సఈద్ ఖుద్రీ ఉల్లేఖనం. (ముస్లిం 49).

عَنْ حُذَيْفَةَ بْنِ الْيَمَانِ ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (وَالَّذِي نَفْسِي بِيَدِهِ لَتَأْمُرُنَّ بِالْمَعْرُوفِ وَلَتَنْهَوُنَّ عَنِ الْمُنْكَرِ أَوْ لَيُوشِكَنَّ اللهُ أَنْ يَبْعَثَ عَلَيْكُمْ عِقَابًا مِنْهُ ثُمَّ تَدْعُونَهُ فَلَا يُسْتَجَابُ لَكُمْ).

"ఎవరి ఆధీనములో నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. మీరు తప్పనిసరిగా మంచిని ఆజ్ఞాపిస్తూ, చెడును ఖండిస్తూ ఉండాలి. అలా చేయక పోయినట్లయితే త్వరలో అల్లాహ్ మీపైకి భయంకరమైన శిక్షను పంపిస్తాడు. అప్పుడు మీరు అతన్ని వేడుకుంటే మీ వేడుకోలు అంగీకరింపబడవు". హుజైఫా ఉల్లేఖనం. (తిర్మిజి 2169).

عَنْ أَبِي بَكْرٍ الصِّدِّيقِ ﷺ أَنَّهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (إِنَّ النَّاسَ إِذَا رَأَوُا الظَّالِمَ فَلَمْ يَأْخُذُوا عَلَى يَدَيْهِ أَوْشَكَ أَنْ يَعُمَّهُمُ اللهُ بِعِقَابٍ مِنْهُ).

"ఎవరు అత్యాచారున్ని చూస్తూ ఉండి, అతని చేతుల్ని స్వాధీనం చేయకున్నట్లయితే (అతన్ని అత్యాచారం నుండి ఆపకున్నట్లయితే) సమీపంలోనే అల్లాహ్ వారందరిపై తన వైపు నుండి విపత్తును కురియ జేస్తాడు". అబూ బక్ర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం. (తిర్మిజి 2168).

**విశేషాలు:**

1- మోక్షానికి మార్గం: మంచిని ఆజ్ఞాపించటం, చెడును నివారించటం.

2- చెడును చూచినవారు, తమ శక్తి ప్రకారం దాని రూపు మాపడం తప్పనిసరి.

3- చేయి ద్వారా చెడును నిర్మూలించుట దాని శక్తి గలవారికే సాధ్యం. ఉదా: తండ్రి లేదా (నగర, రాష్ట్ర, దేశ, విద్యాలయ తదితర) అధికారులు లాంటి వారు.

4- చెడును మనసులో అసహ్యచుకొనడమనగా దాని నుండి దూరముడుట.

5- మంచిని ఆజ్ఞాపించటం, చెడును నివారించటం మానుకొనుట,. దుఆల అనంగీకారానికి మరియు అల్లాహ్ వైపున విపత్తుకు కారణమవుతుంది.

## 7. మంచిని ఆజ్ఞాపించి, చెడును నివారించే పద్ధతులు

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ ٱدۡعُ إِلَىٰ سَبِيلِ رَبِّكَ بِٱلۡحِكۡمَةِ وَٱلۡمَوۡعِظَةِ ٱلۡحَسَنَةِۖ وَجَٰدِلۡهُم بِٱلَّتِي هِيَ أَحۡسَنُۚ ﴾ (النحل 125)

**﴾నీ ప్రభువు మార్గం వైపునకు ఆహ్వానించు, వివేకంతో చక్కని హితబోధతో. ప్రజలతో ఉత్తమోత్తమైన రీతిలో వాదించు﴿**. (నహ్ల్ 16: 125).

﴿ فَبِمَا رَحۡمَةٖ مِّنَ ٱللَّهِ لِنتَ لَهُمۡۖ وَلَوۡ كُنتَ فَظًّا غَلِيظَ ٱلۡقَلۡبِ لَٱنفَضُّواْ مِنۡ حَوۡلِكَۖ ﴾ (آل عمران 159)

**﴾(ప్రవక్తా!) అల్లాహ్ యొక్క అనంత కరుణ వల్లనే నీవు వారిపట్ల మృదు స్వభావుడవయ్యావు. నీవే గనక కర్కశుడవు, కఠిన హృదయుడవు అయినట్లయితే వారందరూ నీ చుట్టు పక్కల నుండి దూరంగా పోయేవారు﴿**. (ఆలె ఇమ్రాన్ 3: 159).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ عَائِشَةَ ﵂ قَالَتْ: قَالَ النَّبِيُّ ﷺ: (إِنَّ اللهَ رَفِيقٌ يُحِبُّ الرِّفْقَ فِي الْأَمْرِ كُلِّهِ).

**"అల్లాహ్ మృదువుడు. సమస్త వ్యవహారాల్లో మృదు వైఖరి అవలంభించడమంటే అల్లాహ్ కు చాలా ఇష్టం".** ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం. (బుఖారి 6927, ముస్లిం 2593).

عَنْ عَائِشَةَ ﵂ زَوْجِ النَّبِيِّ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (إِنَّ الرِّفْقَ لَا يَكُونُ فِي شَيْءٍ إِلَّا زَانَهُ وَلَا يُنْزَعُ مِنْ شَيْءٍ إِلَّا شَانَهُ).

**"మృదు వైఖరి గల ప్రతి విషయములో మేలు కలుగుతుంది. లేని విషయంలో చెడు కలుగుతుంది".** ఉల్లేఖనం: ఆయిషా రజియల్లాహు అన్హా. (ముస్లిం 2594).

عَنْ جَرِيرٍ ﵁ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (مَنْ يُحْرَمْ الرِّفْقَ يُحْرَمْ الْخَيْرَ).

**"మృదు వైఖరి గుణం లేనివాడు సర్వ మేల్లను, శుభాలను కోల్పోయినట్లే".** ఉల్లేఖనం: జరీర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు. (ముస్లిం 2592).

**విశేషాలు:**

1- ఇస్లాం ప్రచారం, మంచిని ఆజ్ఞాపించడం మరియు చెడును నివారించడంలో మృదువైఖరి, వివేకమును పాటించాలని ప్రోత్సహించబడింది.

2- సర్వ కార్యాల్లో మృదు వైఖరి అవలంబించాలని ప్రోత్సహించడబడింది, ఎందుకనా అది నోచుకోని వాడు సర్వ మేల్లను కోల్పోయినట్లే.

## 8. తల్లిదండ్రుల సేవ

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ وَوَصَّيْنَا ٱلْإِنسَـٰنَ بِوَٰلِدَيْهِ حُسْنًا ﴾ (العنكبوت 8)

﴿తన తల్లిదండ్రుల పట్ల సద్భావంతో మెలగుమని మేము మానవునికి ఉపదేశించాము﴾. (అన్ కబూత్ 29: 8).

﴿ وَقَضَىٰ رَبُّكَ أَلَّا تَعْبُدُوٓا۟ إِلَّآ إِيَّاهُ وَبِٱلْوَٰلِدَيْنِ إِحْسَـٰنًا ۚ إِمَّا يَبْلُغَنَّ عِندَكَ ٱلْكِبَرَ أَحَدُهُمَآ أَوْ كِلَاهُمَا فَلَا تَقُل لَّهُمَآ أُفٍّ وَلَا تَنْهَرْهُمَا وَقُل لَّهُمَا قَوْلًا كَرِيمًا ﴿٢٣﴾ ﴾ (الإسراء 23)

﴿నీ ప్రభువు ఇలా నిర్ణయం చేశాడు. మీరు కేవలం ఆయన్ను తప్ప మరెవరినీ ఆరాధించకండి. తల్లిదండ్రులతో మంచితనంతో వ్యవహరించండి. ఒకవేళ మీవద్ద వారిలో ఒకరు గాని ఇద్దరుగాని ముసలివారై ఉంటే, వారిముందు విసుగ్గా 'ఛీ' అని కూడా అనకండి. వారిని కసురుకుంటూ సమాధానం ఇవ్వకండి. వారితో మర్యాదగా మాట్లాడండి﴾. (బనీ ఇస్రాయీల్ 17: 23).

﴿ وَوَصَّيْنَا ٱلْإِنسَـٰنَ بِوَٰلِدَيْهِ حَمَلَتْهُ أُمُّهُۥ وَهْنًا عَلَىٰ وَهْنٍ وَفِصَـٰلُهُۥ فِى عَامَيْنِ أَنِ ٱشْكُرْ لِى وَلِوَٰلِدَيْكَ ﴾ (لقمان 14)

﴿మానవుడు తన తల్లిదండ్రుల హక్కును గుర్తించాలని స్వయంగా మేమే అతనికి నిర్దేశించాము. అతని తల్లి బలహీనతపై బలహీనతను సహించి అతనిని తన కడుపున మోసింది. అతను పాలు విడిచి పెట్టటానికి రెండు సంవత్సరాలు పట్టింది. (అందుకే మేము అతనికి ఇలా బోధించాము) "నాకు కృతజ్ఞుడవై ఉండు, నీ తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపు﴾. (లుఖ్మాన్, 31:14).

ప్రవక్త ﷺ సూక్తులు

عَن عَبْدِ الله ﷺ قَالَ: سَأَلْتُ النَّبِيَّ ﷺ أَيُّ الْعَمَلِ أَحَبُّ إِلَى الله قَالَ: (الصَّلاَةُ عَلَى وَقْتِهَا) قَالَ: ثُمَّ أَيٌّ قَالَ: (ثُمَّ بِرُّ الْوَالِدَيْنِ) قَالَ: ثُمَّ أَيٌّ قَالَ: (الْجِهَادُ فِي سَبِيلِ الله).

అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం: నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా ప్రశ్నించాను: 'అల్లాహ్ కు అన్నిటికంటే ఎక్కువ ప్రియమైన ఆచరణ ఏది?' అని. **"నమాజు దాని సమయంలో చేయడం"** అని ఆయన సమాధానమిచ్చారు. 'ఆ తరువాత ఆచరణ ఏది' అని అడిగాను. **"తల్లిదండ్రుల పట్ల సద్వర్తనతో మెలగడం"** అని చెప్పారు. 'ఆ తరువాత ఏది' అని నేను మళ్ళీ ప్రశ్నించాను. **"అల్లాహ్ మార్గంలో పోరాడడం"** అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు. (బుఖారి 527, ముస్లిం 85).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى رَسُولِ اللهِ ﷺ فَقَالَ: يَا رَسُولَ اللهِ مَنْ أَحَقُّ النَّاسِ بِحُسْنِ صَحَابَتِي قَالَ: **(أُمُّكَ)** قَالَ: ثُمَّ مَنْ قَالَ: **(ثُمَّ أُمُّكَ)** قَالَ: ثُمَّ مَنْ قَالَ: **(ثُمَّ أُمُّكَ)** قَالَ: ثُمَّ مَنْ قَالَ: **(ثُمَّ أَبُوكَ)**.

అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం: ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చి, 'ప్రవక్తా! నా సేవ, సద్వర్తనలకు అందరికంటే ఎక్కువ హక్కుగలవారెవరు?' అని అడిగాడు. **"నీ తల్లి"** అని చెప్పారు ప్రవక్త ﷺ. 'ఆ తరువాత ఎవరూ?' అంటే **"నీ తల్లి"** అనే చెప్పారు ప్రవక్త ﷺ. తిరిగి అతను 'ఆ తరువాత ఎవరూ?' అని అడిగాడు. **"నీ తల్లి"** అనే జవాబిచ్చారు ప్రవక్త ﷺ. 'ఆ తరువాత ఎవరూ' అని మళ్ళీ అడిగాడతను. దానికి ప్రవక్త ﷺ చెప్పారు: **"నీ తండ్రి"** అని. (బుఖారి 5971, ముస్లిం 2548).

**విశేషాలు:**

1- తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలు చూపాలని, వారికి విధేయులయి ఉండాలని మరియు వారితో ఎల్లప్పుడూ సద్వర్తనతో మెలుగుతూ, ఉపకారం చేస్తూ ఉండే కాంక్ష ఉంచాలని ఇస్లాం ఆదేశిస్తుంది.

2- నియమిత కాలములో నమాజు తరువాత, తల్లిదండ్రుల సేవయే అల్లాహ్ కు అత్యంత ప్రియమైన ఆచరణ.

3- వారి అవిధేయత, వారితో కఠోరంగా, కర్కశంగా మాట్లాడుట మరియు

వారిని ఊఁ లేక ఛీ అని అనుట నుండి కఠినంగా హెచ్చరించబడింది.

4- తల్లి పట్ల ఉపకారం, విధేయత హక్కు తండ్రి కన్నా ఎక్కువ ఉందని తెలుపబడింది.

## 9. సద్వర్తన

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ وَإِنَّكَ لَعَلَىٰ خُلُقٍ عَظِيمٍ ﴾ (القلم 4)

﴾నీవు నిస్సందేహంగా మహోన్నతమైన శీలం కలవాడవు﴿. (ఖలం, 68:4).

﴿ فَبِمَا رَحْمَةٍ مِّنَ ٱللَّهِ لِنتَ لَهُمْ ۖ وَلَوْ كُنتَ فَظًّا غَلِيظَ ٱلْقَلْبِ لَٱنفَضُّوا۟ مِنْ حَوْلِكَ ﴾ (آل عمران 159)

﴾(ప్రవక్తా!) అల్లాహ్ యొక్క అనంత కరుణ వల్లనే నీవు వారిపట్ల మృదు స్వభావుడవు అయ్యావు. నీవే గనక కర్కశుడవు, కఠిన హృదయుడవు అయినట్లయితే వారందరూ నీ చుట్టు పక్కల నుండి దూరంగా పోయేవారు﴿. (ఆలె ఇమ్రాన్, 3:159).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي الدَّرْدَاءِ رضي الله عنه أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (مَا شَيْءٌ أَثْقَلُ فِي مِيزَانِ الْمُؤْمِنِ يَوْمَ الْقِيَامَةِ مِنْ خُلُقٍ حَسَنٍ وَإِنَّ اللهَ لَيُبْغِضُ الْفَاحِشَ الْبَذِيءَ).

"ప్రళయదినాన విశ్వాసుని త్రాసులో అత్యంత భారమయిన సత్కార్యం సద్వర్తనే ఉంటుంది. నోటితో అశ్లీల పదాలు పలికేవాడు, దుర్భాషలాడేవాడినీ అల్లాహ్ అమితంగా అసహ్యించుకుంటాడు". ఉల్లేఖనం: అబూ దర్దా రజియల్లాహు అన్హు. (తిర్మిజి: 2002).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: سُئِلَ رَسُولُ اللهِ ﷺ عَنْ أَكْثَرِ مَا يُدْخِلُ النَّاسَ الْجَنَّةَ فَقَالَ: (تَقْوَى اللهِ وَحُسْنُ الْخُلُقِ).

ప్రజల స్వర్గ ప్రవేశానికి ఏ ఆచరణలు అధికంగా కారణమవుతాయి? అని వచ్చిన ప్రశ్నకు ప్రవక్త ﷺ ఇలా సమాధానమిచ్చారు: "**అల్లాహ్ భయబీతి (తఖ్వా) మరియు సద్వర్తన**". ఉల్లేఖనం: అబూ హురైర ﷺ. (తిర్మిజి: 2004).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (أَكْمَلُ الْمُؤْمِنِينَ إِيمَانًا أَحْسَنُهُمْ خُلُقًا وَخِيَارُكُمْ خِيَارُكُمْ لِنِسَائِهِمْ خُلُقًا).

"**సద్వర్తనగల విశ్వాసులే వారిలో సంపూర్ణ విశ్వాసం గలవారు. తమ ఇల్లాలి పట్ల సద్వర్తనతో మెలిగేవారే మీలో చాలా మంచివారు**". ఉల్లేఖనం: అబూ హురైర ﷺ . (తిర్మిజి 1162).

عَنْ عَائِشَةَ ﷺ قَالَتْ سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (إِنَّ الْمُؤْمِنَ لَيُدْرِكُ بِحُسْنِ خُلُقِهِ دَرَجَةَ الصَّائِمِ الْقَائِمِ).

"**నైతిక గుణాల వల్ల ఒక విశ్వాసునికి ఉపవాసమున్న వాని మరియు రాత్రి వేళ తహజ్జుద్ నమాజ్ సలుపు వారంత స్థానం లభిస్తుంది**". ఉల్లేఖనం: ఆయిష రజియల్లాహు అన్హా. (అబూ దావూద్ 4798).

**విశేషాలు:**

1- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతి ఉత్తమ గుణముగలవారని తెలిసింది.

2- సద్వర్తన ఘనత, దాని స్థానం తెలిసింది. స్వర్గ ప్రవేశానికి, ఉన్నత స్థానానికి ఏ సత్కార్యాలు అధికంగా కారణమవుతాయో అందులో ఒకటి సద్వర్తన. ప్రళయదినాన కర్మలు తూకం చేయబడతాయి. ఒక ముస్లిం త్రాసులో అతి భారముగల క్రియ అల్లాహ్ భీతి, మరియు సద్వర్తన ఉంటాయి.

3- మంచి మాట మాట్లాడాలని, మంచి పనులే చేయాలని ఇస్లాం ప్రోత్సహిస్తుంది.

4- సద్భావంతో జీవితం గడుపుకునే భార్యభర్తల ప్రాముఖ్యత.

5- సత్కార్యాలతో విశ్వాసం పెరుగుతుంది. దుష్కార్యాలతో విశ్వాసం తరుగుతుంది.

## 10. సౌమ్యం, మృదువైఖరి

**అల్లాహ్ ఆదేశం:**

﴿ فَبِمَا رَحْمَةٍ مِّنَ ٱللَّهِ لِنتَ لَهُمْ ۖ وَلَوْ كُنتَ فَظًّا غَلِيظَ ٱلْقَلْبِ لَٱنفَضُّوا۟ مِنْ حَوْلِكَ ﴾ (آل عمران 159)

﴾(ప్రవక్తా!) అల్లాహ్ యొక్క అనంత కరుణ వల్లనే నీవు వారిపట్ల మృదు స్వభావుడవు అయ్యావు. నీవే గనక కర్కశుడవు, కఠిన హృదయుడవు అయినట్లయితే వారందరూ నీ చుట్టు పక్కల నుండి దూరంగా పోయేవారు﴿. (ఆలె ఇమ్రాన్, 3:159).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ عَائِشَةَ ؓ قَالَتْ: قَالَ النَّبِيُّ ﷺ: (إِنَّ اللهَ رَفِيقٌ يُحِبُّ الرِّفْقَ فِي الْأَمْرِ كُلِّهِ).

"అల్లాహ్ మృదువుడు. సమస్త వ్యవహారాల్లో మృదు వైఖరి అవలంబించడమంటే అల్లాహ్ కు చాలా ఇష్టం". ఉల్లేఖనం: ఆయిషా రజియల్లాహు అన్హా. (బుఖారి 6927, ముస్లిం 2593).

عَنْ ابْنِ عَبَّاسٍ ؓ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ لِلْأَشَجِّ أَشَجِّ عَبْدِ الْقَيْسِ: (إِنَّ فِيكَ خَصْلَتَيْنِ يُحِبُّهُمَا اللهُ: الْحِلْمُ وَالْأَنَاةُ).

మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్ ఖైస్ తెగ ప్రతినిధి వర్గనాయకుడైన అషజ్జ్ ను సంబోధించి ఇలా అన్నారు: **"నీలో రెండు సద్గుణాలున్నాయి. అవి అల్లాహ్ కు ఎంతో ఇష్టమయినవి. అవి: సహనం, సౌమ్యం"**. ఉల్లేఖనం: ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు. (ముస్లిం 17).

عَنْ عَائِشَةَ ﷺ زَوْجِ النَّبِيِّ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (إِنَّ الرِّفْقَ لَا يَكُونُ فِي شَيْءٍ إِلَّا زَانَهُ وَلَا يُنْزَعُ مِنْ شَيْءٍ إِلَّا شَانَهُ).

**"మృదు వైఖరి గల ప్రతి విషయములో మేలు కలుగుతుంది. లేని విషయంలో చెడు కలుగుతుంది"**. ఉల్లేఖనం: ఆయిషా రజియల్లాహు అన్హా. (ముస్లిం 2594).

عَنْ جَرِيرٍ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (مَنْ يُحْرَمْ الرِّفْقَ يُحْرَمْ الْخَيْرَ).

**"మృదు వైఖరి గుణం లేనివాడు సర్వ మేల్లను, శుభాలను కోల్పోయినట్లే"**. ఉల్లేఖనం: జరీర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు. (ముస్లిం 2592).

**విశేషాలు:**

1- అల్లాహ్ మృదువైఖరిని ప్రేమిస్తాడు. మృదువైఖరి మేలు చేకూరుతుంది.

2- ప్రజల ఎడల జాలితనము, మెతక వైఖరి అవలంభించుట స్వర్గవాసుల గుణం.

3- సహనం ఘనతగలది. మరియు ఆగ్రహం, కోపం నివారించబడినది.

## 11. కరుణ

**ప్రవక్త ﷺ గురించి అల్లాహ్ ఇలా తెలిపాడు:**

﴿ بِٱلْمُؤْمِنِينَ رَءُوفٌ رَّحِيمٌ ﴿١٢٨﴾ ﴾ (التوبة 128)

**﴾విశ్వాసులపై ఆయన వాత్సల్యం, కారుణ్యం గలవారు﴿**. (తౌబా 9: 128).

**విశ్వాసుల గురించి ఇలా తెలిపాడు:**

﴿ رُحَمَآءُ بَيْنَهُمْ ﴾(الفتح 29)

﴿పరస్పరం కరుణామయులుగానూ ఉంటారు﴾. (ఫత్‌హ్ 48: 29).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ جَرِيرِ بْنِ عَبْدِ اللهِ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (لَا يَرْحَمُ اللهُ مَنْ لَا يَرْحَمُ النَّاسَ).

**"ప్రజల ఎడల కరుణ చూపని వారిని అల్లాహ్ కరుణించడు"**. ఉల్లేఖనం: జరీర్ బిన్ అబ్దుల్లాహ్ ﷺ. (బుఖారి 7376, ముస్లిం 2319).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: سَمِعْتُ أَبَا الْقَاسِمِ ﷺ يَقُولُ: (لَا تُنْزَعُ الرَّحْمَةُ إِلَّا مِنْ شَقِيٍّ).

**"దురద్రుష్టుని (హృదయం నుండే) దయ, కరుణ తీయబడుతుంది"**. ఉల్లేఖనం: అబూ హురైర ﷺ. (తిర్మిజి 1923).

**విశేషాలు:**

1- విశ్వాసుల ఉత్తమ గుణము కరుణ, దయ.

2- ప్రజల ఎడల కరుణ చూపుట అల్లాహ్ కరుణ పొందటానికి ముఖ్యకారణం.

3- హృదయంలో కరుణ లేకపోవటం మనిషి దురదృష్టానికి సూచిక.

## 12. 'జుల్మ్' (అన్యాయం, దౌర్జన్యం) నిషిద్ధం

**అల్లాహ్ ఆదేశం:**

﴿ مَا لِلظَّٰلِمِينَ مِنْ حَمِيمٍ وَلَا شَفِيعٍ يُطَاعُ ﴿١٨﴾ ﴾(غافر 18)

﴾అన్యాయులకు, దౌర్జన్యపరులకు ఆప్తమిత్రుడుగానీ, మాట చెల్లుబడి అయ్యే సిఫారసు చేసేవాడుగానీ ఎవ్వడూ ఉండడు﴿. (మోమిన్ 40: 18).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي ذَرٍّ ﷺ عَنْ النَّبِيِّ ﷺ فِيمَا رَوَى عَنِ الله تَبَارَكَ وَتَعَالَى أَنَّهُ قَالَ: (يَا عِبَادِي إِنِّي حَرَّمْتُ الظُّلْمَ عَلَى نَفْسِي وَجَعَلْتُهُ بَيْنَكُمْ مُحَرَّمًا فَلَا تَظَالَمُوا).

అల్లాహ్ ఈ విధంగా బోధించినట్లు మాహనీయ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు: "నా దాసులారా! నేను దౌర్జన్యాన్ని నిషేధిస్తున్నాను. మీరు కూడా ఒకరిపై నొకరు దౌర్జన్యం చేయడం నిషిద్ధం అని భావించండి, అలాగే ఆచరించండి". ఉల్లేఖనం: అబూ జర్ర్ రజియల్లాహు అన్హు. (ముస్లిం 2577).

عَنْ جَابِرِ بْنِ عَبْدِ الله ﷺ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (اتَّقُوا الظُّلْمَ فَإِنَّ الظُّلْمَ ظُلُمَاتٌ يَوْمَ الْقِيَامَةِ).

"అన్యాయం, అత్యాచారం నుండి దూరముండండి. నిశ్చయంగా అత్యాచారము ప్రళయదినాన (ఆ అత్యాచారి పట్ల) అంధకారంగా పరిణమిస్తుంది". ఉల్లేఖనం: జాబిర్ రజియల్లాహు అన్హు. (ముస్లిం 2578).

عَنْ ابْنِ عَبَّاسٍ ﷺ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (وَاتَّقِ دَعْوَةَ الْمَظْلُومِ فَإِنَّهُ لَيْسَ بَيْنَهُ وَبَيْنَ الله حِجَابٌ).

"పీడితుని ఆర్తనాదానికి భయపడు. దాని మధ్య అల్లాహ్ మధ్య ఏమీ అడ్డు లేదు". (అనగా అల్లాహ్ పీడితుని బాధను విని, దౌర్జన్యపరుడ్ని శిక్షిస్తాడు). ఉల్లేఖనం: ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు. (బుఖారి 1496, ముస్లిం 19).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (مَنْ كَانَتْ لَهُ مَظْلَمَةٌ لِأَخِيهِ مِنْ عِرْضِهِ أَوْ شَيْءٍ فَلْيَتَحَلَّلْهُ مِنْهُ الْيَوْمَ قَبْلَ أَنْ لَا يَكُونَ دِينَارٌ وَلَا دِرْهَمٌ إِنْ

كَانَ لَهُ عَمَلٌ صَالِحٌ أُخِذَ مِنْهُ بِقَدْرِ مَظْلَمَتِهِ وَإِنْ لَمْ تَكُنْ لَهُ حَسَنَاتٌ أُخِذَ مِنْ سَيِّئَاتِ صَاحِبِهِ فَحُمِلَ عَلَيْهِ).

"ఎవనిపై తన సోదరుడ్ని అవమానపరచిన లేదా మరే విధమైన అన్యాయము ఉన్నచో, దిర్హమ్ వ దీనార్ (డబ్బు, ధనం) చెల్లని ఆ (ప్రళయ) దినం రాకా ముందే క్షమాపణ కోరి లేదా వారి హక్కు ఇచ్చేసి) తొలిగిపోవాలి. లేదా ఆ రోజున బాధితుని వద్ద పుణ్యాలున్నచో తను ఎంత అన్యాయమ చేశాడో అన్ని పుణ్యాలు తీసుకొనబడును. అతని వద్ద పుణ్యాలు లేనిచో పీడితుని పాపాలు తీసుకొని అతనిపై వేయబడును". ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (బుఖారి 2449).

**విశేషాలు:**

1- దౌర్జన్యం నిషిద్ధం కనుక భయపడి ఉండాలి.

2- అత్యాచారికి ఇహపర లోకాల్లో కఠిన శిక్ష గలుగును.

3- పీడితుని అర్తనాదన అత్యాచారి పట్ల స్వీకరించబడుతుంది.

# 13. ముస్లిమును వధించడం నిషిద్ధం

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ وَمَن يَقْتُلْ مُؤْمِنًا مُّتَعَمِّدًا فَجَزَآؤُهُۥ جَهَنَّمُ خَٰلِدًا فِيهَا وَغَضِبَ ٱللَّهُ عَلَيْهِ وَلَعَنَهُۥ وَأَعَدَّ لَهُۥ عَذَابًا عَظِيمًا ﴿٩٣﴾ ﴾ (النساء 93)

﴿ఉద్దేశ్యపూర్వకంగా ఒక విశ్వాసిని చంపేవానికి ప్రతిఫలం నరకం. అందులో అతడు సదా ఉంటాడు. అతనిపై అల్లాహ్ ఆగ్రహం, శాపం అవతరిస్తాయి. అల్లాహ్ అతడి కొరకు కఠినమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు﴾. (నిసా 4: 93).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ عَبْدِ الله ﷺ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (أَوَّلُ مَا يُقْضَى بَيْنَ النَّاسِ يَوْمَ الْقِيَامَةِ فِي الدِّمَاءِ).

**"ప్రళయదినాన రక్తాలు చిందించిన వారిపట్ల మొదటి తీర్పు జరుగును".** అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం. (ముస్లిం 1678, బుఖారి 6533).

عَنْ عَبْدِ الله بْنِ عَمْرٍو ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (لَزَوَالُ الدُّنْيَا أَهْوَنُ عِنْدَ الله مِنْ قَتْلِ رَجُلٍ مُسْلِمٍ).

**"అల్లాహ్ యందు ఒక విశ్వాసున్ని సంహరించటం కన్నా ప్రపంచనాశనము చాలా సులభం".** ఉల్లేఖనం: అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా. (నసాయి 3922, తిర్మిజి 1395).

**విశేషాలు:**

1- ముస్లింను వధించటం చాలా ఘోర పాపం. అల్లాహ్ వద్ద ముస్లిం విలువ చాలా గొప్పది.

2- రక్తాలు చిందించటం ఘోర పాపం. కాబట్టి మొదటి తీర్పు దాని గూర్చే అగును.

3- వధించిన వానిని ఇహలోకములో వధింపబడును. మరియు పరలోకము నందు అతడు శాశ్వతంగా నరకములో ఉండును.

# 14. ముస్లింపై మరొక ముస్లిం హక్కులు

**అల్లాహ్ ఆదేశం:**

﴿ إِنَّمَا ٱلْمُؤْمِنُونَ إِخْوَةٌ ﴾ (الحجرات 10)

**﴾విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు﴿**. (హుజురాత్ 49: 10).

ప్రవక్త ﷺ సూక్తులు:

عَنْ أَبِي مُوسَى ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (الْمُؤْمِنُ لِلْمُؤْمِنِ كَالْبُنْيَانِ يَشُدُّ بَعْضُهُ بَعْضًا).

"విశ్వాసి మరొక విశ్వాసితో కలసి ఒక కట్టడంలా రూపొందుతాడు. దాని ఒక భాగం మరొక భాగానికి బలం చేకూర్చుతుంది". ఉల్లేఖనం: అబూ మూసా అష్అరీ రజియల్లాహు అన్హు. (బుఖారి 2446, ముస్లిం 2585).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (الْمُسْلِمُ أَخُو الْمُسْلِمِ لا يَخُونُهُ وَلَا يَكْذِبُهُ وَلَا يَخْذُلُهُ كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ عِرْضُهُ وَمَالُهُ وَدَمُهُ التَّقْوَى هَا هُنَا بِحَسْبِ امْرِئٍ مِنْ الشَّرِّ أَنْ يَحْتَقِرَ أَخَاهُ الْمُسْلِمَ).

"ఒక ముస్లిం మరొక ముస్లింకు సోదరుడు. అతనికి ద్రోహం చేయకూడదు. అతనితో అసత్య వ్యవహారం చేయకూడదు. అసహాయంగా ఉండకూడదు. ఒక ముస్లిం మరొక ముస్లింని అవమాన పరుచుట, వధించుట మరియు అతని సొమ్ముకు కాజేయుట నిషిద్ధం. 'తఖ్వా' (అల్లాహ్ భయభీతి) ఇక్కడ ఉంది (అని ప్రవక్త ఛాతి వైపు సైగ చేశారు). ఒక ముస్లింని హీనపరచడం దుష్ ప్రవర్తన గల వ్యక్తి చిహ్నం". ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (తిర్మిజి 1927. దీని భావం ముస్లిం 2564లో ఉంది).

عَنْ أَنَسٍ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (لَا يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّى يُحِبَّ لِأَخِيهِ مَا يُحِبُّ لِنَفْسِهِ).

"తన కొరకు ఇష్టపడినదాన్ని తన సోదరుని కొరకు ఇష్టపడనంత వరకు ఏ వ్యక్తి కూడా విశ్వాసి కాజాలడు". ఉల్లేఖనం: అనస్ రజియల్లాహు అన్హు. (బుఖారి 13, ముస్లిం 45).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (مَنْ نَفَّسَ عَنْ مُؤْمِنٍ كُرْبَةً مِنْ كُرَبِ الدُّنْيَا نَفَّسَ اللهُ عَنْهُ كُرْبَةً مِنْ كُرَبِ يَوْمِ الْقِيَامَةِ وَمَنْ يَسَّرَ عَلَى مُعْسِرٍ يَسَّرَ اللهُ عَلَيْهِ فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَمَنْ سَتَرَ مُسْلِمًا سَتَرَهُ اللهُ فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَاللهُ فِي عَوْنِ الْعَبْدِ مَا كَانَ الْعَبْدُ فِي عَوْنِ أَخِيهِ).

"ఎవరయితే ఒక ముస్లింపై ఆసన్నమయిన కష్టాన్ని దూరం చేస్తారో, అతనికి ప్రళయదినాన ఎదురయ్యే కష్టాన్ని అల్లాహ్ దూరం చేస్తాడు. ఎవరయితే ఋణగ్రస్తునికి వీలైనంత వ్యవధిస్తాడో అల్లాహ్ ఇహపరలోకాల్లో అతనికి సౌలభ్యం కలుగ జేస్తాడు. ఎవరయితే ముస్లిం యొక్క లోటుపాట్లను మరుగు పరుస్తాడో అల్లాహ్ ప్రళయదినాన అతని తప్పిదాలను కప్పిపుచ్చుతాడు. తన సోదరుని సహాయములో ఉన్నవారికి అల్లాహ్ సహాయపడతాడు". ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (ముస్లిం 2699).

**విశేషాలు:**

1- విశ్వాసులు పరస్పర సహోదరులు. రాజు, బంటు, చిన్న, పెద్ద ఎవరైనా సరే.

2- ముస్లిములు పరస్పరం చేదోడువాదోడుగా ఉండాలని, అక్కరగల వారికి ధర్మప్రకారంగా సహాయపడాలని చాలా ప్రోత్సహించబడింది.

3- నిస్సహాయంగా ఉన్నవారికి సహాయపడుట ఘనతగల విషయం, చాలా పుణ్యం.

## 15. ఇరుగు పొరుగు వారి హక్కులు

**అల్లాహ్ ఆదేశం:**

﴿ وَٱعْبُدُوا۟ ٱللَّهَ وَلَا تُشْرِكُوا۟ بِهِۦ شَيْـًٔا ۖ وَبِٱلْوَٰلِدَيْنِ إِحْسَٰنًا وَبِذِى ٱلْقُرْبَىٰ وَٱلْيَتَٰمَىٰ وَٱلْمَسَٰكِينِ وَٱلْجَارِ ذِى ٱلْقُرْبَىٰ وَٱلْجَارِ ٱلْجُنُبِ وَٱلصَّاحِبِ بِٱلْجَنۢبِ وَٱبْنِ ٱلسَّبِيلِ ﴾ (النساء 36)

﴿మీరంతా అల్లాహ్ కు దాస్యం చెయ్యండి. ఎవరినీ ఆయనకు భాగస్వాములుగా చేయకండి. తల్లిదండ్రుల ఎడల సద్భావంతో మెలగండి. బంధువులూ, అనాథులూ, నిరుపేదల పట్ల మంచిగా వ్యవహరించండి. పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులయిన పొరుగువారు, ప్రక్కనున్న మిత్రులు, బాటసారులు వీరందరి పట్ల మంచిగా వ్యవహరించండి﴾. (నిసా 4: 36).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي شُرَيْحٍ ﷺ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (وَاللهِ لَا يُؤْمِنُ وَاللهِ لَا يُؤْمِنُ وَاللهِ لَا يُؤْمِنُ) قِيلَ: وَمَنْ يَا رَسُولَ اللهِ؟ قَالَ: (الَّذِي لَا يَأْمَنُ جَارُهُ بَوَايِقَهُ).

ఒక సారి మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"అల్లాహ్ సాక్షిగా అతను విశ్వాసి కాడు, అల్లాహ్ సాక్షిగా అతను విశ్వాసి కాడు, అల్లాహ్ సాక్షిగా అతను విశ్వాసి కాడు"**. ఎవరు ప్రవక్తా అని అడగ్గా, **"ఎవరి పొరుగు వారికయితే వారు పెట్టే కష్టాల వల్ల అశాంతి కలుగుతుందో వారు"** అని ప్రవచించారు ప్రవక్త. ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (బుఖారి 6016).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَلَا يُؤْذِ جَارَهُ وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيُكْرِمْ ضَيْفَهُ وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيَقُلْ خَيْرًا أَوْ لِيَصْمُتْ).

**"అల్లాహ్ మరియు ప్రళయదినంపై విశ్వాసమున్నవారు పొరుగు వారికి కష్ట పెట్టకూడదు. ఎవరయిత్తే అల్లాహ్ ను పరలోక దినాన్ని విశ్వసిస్తారో, వారు తమ అతిథిని ఆదరించి సత్కరించాలి. అల్లాహ్ మరియు పరలోక దినాన్ని విశ్వసించువారు మంచి మాట మాట్లాడాలి లేదా మౌనం వహించాలి"**. ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (బుఖారి 6018, ముస్లిం 47).

**విశేషాలు:**

1- పొరుగువారికి ఉపకారం చేస్తూ ఉండాలి. కష్టపెట్ట కూడదని ప్రోత్సహిస్తూ చాలా తాకీదు చేయబడింది.

2- ఉత్తమ విశ్వాసముగల మానవుడు, పొరుగువారితో సద్వర్తనతో మెలిగి, కష్టపెట్టకుండా ఉన్నవాడు. (ఆ పొరుగు వారు ముస్లిమేతరులైనప్పటికీ).

## 16. నాలుక భయంకరాలు

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ ۝١٨ ﴾ (ق 18)

**﴿అతని నోటి నుండి వెడలే ప్రతి మాటనూ వ్రాయటానికి అనుక్షణం ఒక పరిశీలకుడు సిద్ధంగా ఉంటాడు﴾**. (ఖాఫ్ 50: 18).

﴿ وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِۦ عِلْمٌ ۚ إِنَّ ٱلسَّمْعَ وَٱلْبَصَرَ وَٱلْفُؤَادَ كُلُّ أُو۟لَٰٓئِكَ كَانَ عَنْهُ مَسْـُٔولًا ۝٣٦ ﴾ (الإسراء 36)

**﴿మీకు తెలియని విషయం వెంట పడకండి. నిశ్చయంగా కళ్ళూ, చెవులూ, మనస్సూ అన్నింటి విషయంలోనూ విచారణ జరుగుతుంది﴾**. (బనీ ఇస్రాయీల్ 17: 36).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي مُوسَى ﷺ قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللهِ! أَيُّ الْإِسْلَامِ أَفْضَلُ؟ قَالَ: (مَنْ سَلِمَ الْـمُسْلِمُونَ مِنْ لِسَانِهِ وَيَدِهِ).

ప్రవక్తా! ఉత్తమ విశ్వాసులెవరు?' అని నేనడగ్గా, "ఎవరి నాలుక మరియు చెయ్యి ద్వారా ఇతర ముస్లిములు శాంతి పొందుతారో అతడే" అని మహా

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చారు. ఉల్లేఖనం: అబూ మూసా అష్అరీ రజియల్లాహు అన్హు. (ముస్లిం 42, బుఖారి 11).

عَنْ سَهْلِ بْنِ سَعْدٍ ﷺ عَنْ رَسُولِ اللهِ ﷺ: (قَالَ مَنْ يَضْمَنْ لِي مَا بَيْنَ لَحْيَيْهِ وَمَا بَيْنَ رِجْلَيْهِ أَضْمَنْ لَهُ الْجَنَّةَ).

**"ఎవరైతే తమ పెదాల మధ్య ఉన్న దాన్ని, ఉరువుల మధ్య ఉన్న దాన్ని కాపాడుకునే బాధ్యత తీసుకుంటారో వారికి స్వర్గం లభింపజేసే పూచీ నాది".** ఉల్లేఖనం: సహల్ బిన్ సఅద్ రజియల్లాహు అన్హు. (బుఖారి 6474).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (إِنَّ الْعَبْدَ لَيَتَكَلَّمُ بِالْكَلِمَةِ مَا يَتَبَيَّنُ فِيهَا يَزِلُّ بِهَا فِي النَّارِ أَبْعَدَ مِمَّا بَيْنَ الْمَشْرِقِ).

**"దాసుడు ఆలోచించక, గ్రహించక పలికే మాటకు బదులుగా నరకు కూపములో పడతాడు. తూర్పు పడమర మధ్య ఉన్నంత దూరం దాని లోతు ఉంటుంది".** ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (బుఖారి 6477, ముస్లిం 2988).

**విశేషాలు:**

1- నాలుక భయంకరాల నుండి జాగ్రత్త ఉండాలి. అనాలోచనతో ఉచ్చరించిన మాటల ద్వారా మానవుడు నరకములో చేరుకుంటాడు. మరియు ఇదే నాలుక ఉపయోగము అధర్మంగా ఉంటే నరక ప్రవేశానికి కారణము. మరియు ధర్మంగా ఉంటే స్వర్గప్రవేశానికి కారణమగును. అనేక మంది పాపానికి గురి అయ్యే కారణము అనవసరంగా నిర్లక్ష్యంగా మాట్లాడడమే.

2- మాట్లాడే ప్రతి మాట మరియు ప్రతి చిన్న పని గురించి కూడా విచారణ జరగనున్నది. (మనిషి అవయవాలలో) నాలుక మరియు మర్మాంగము చాలా భయంకరమైనవి.

# 17. పరోక్షనింద నిషిద్ధం

**అల్లాహ్ ఆదేశం:**

﴿ وَلَا يَغْتَب بَّعْضُكُم بَعْضًا ۚ أَيُحِبُّ أَحَدُكُمْ أَن يَأْكُلَ لَحْمَ أَخِيهِ مَيْتًا فَكَرِهْتُمُوهُ ۚ ﴾ (الحجرات 12).

**﴿మీలో ఎవరూ ఎవరినీ పరోక్షంగా నిందించరాదు. మీలో ఎవరైనా మీ మృతసోదరుని మాంసం తినటానికి ఇష్టపడతారా? చూడండి, మీరే స్వయంగా దీనిని అసహ్యించుకుంటారు﴾**. (హుజురాత్ 49: 12).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (أَتَدْرُونَ مَا الْغِيبَةُ؟) قَالُوا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ قَالَ: (ذِكْرُكَ أَخَاكَ بِمَا يَكْرَهُ) قِيلَ: أَفَرَأَيْتَ إِنْ كَانَ فِي أَخِي مَا أَقُولُ، قَالَ: (إِنْ كَانَ فِيهِ مَا تَقُولُ فَقَدْ اغْتَبْتَهُ وَإِنْ لَمْ يَكُنْ فِيهِ فَقَدْ بَهَتَّهُ).

ఒక సారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అడిగారు, **"పరోక్షనింద అంటేమిటో మీకు తెలుసా?"** అని. 'అల్లాహ్, ఆయన ప్రవక్తకే బాగా తెలుసు' అన్నారు అక్కడున్నవారు. అప్పుడు ప్రవక్త చెప్పారు: **"పరోక్ష నింద అంటే మీరు మీ సోదరుని ప్రస్తావన అతనికి నచ్చని విధంగా చేయడం అన్న మాట.** దానికి వారు, 'అయితే నేను చెప్పే విషయం నా సోదరునిలో వాస్తవంగా ఉన్నప్పటికీ అది పరోక్షనిందే అవుతుందా?' అని ఆశ్చర్యంగా అడిగారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం **"నీవు చెప్పే విషయం అతనిలో ఉన్నదయితేనే అది పరోక్షనింద అవుతుంది. అతనిలో లేని విషయాన్ని నీవు చెప్పినట్లయితే అది అపనింద అవుతుంది"** అని విశదీకరించారు. ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (ముస్లిం 2589).

عَنْ عَائِشَةَ ﵂ قَالَتْ: قُلْتُ لِلنَّبِيِّ ﷺ: حَسْبُكَ مِنْ صَفِيَّةَ كَذَا وَكَذَا (تَعْنِي قَصِيرَةً) فَقَالَ: (لَقَدْ قُلْتِ كَلِمَةً لَوْ مُزِجَتْ بِمَاءِ الْبَحْرِ لَمَزَجَتْهُ).

నేనొకసారి మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో సఫియలో ఉన్న ఈ లోపాలే చాలు, ఆమె పొట్టిది' అని అన్నాను. దానికి ప్రవక్త ﷺ **"ఆయిషా! నీవు పలికిన మాట ఎంత మలినమైనదంటే, దాన్ని సముద్రములో రంగరిస్తే సముద్రమంతా కలుషితమైపోతుంది"** అని బాధతో అన్నారు. ఉల్లేఖనం: ఆయిషా రజియల్లాహు అన్హా. (అబూదావూద్ 4875, తిర్మిజి 2502).

عَنْ أَبِي هُرَيْرَةَ ﵁ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (كُلُّ الْمُسْلِمِ عَلَى الْمُسْلِمِ حَرَامٌ عِرْضُهُ وَمَالُهُ وَدَمُهُ).

**"ఒక ముస్లిం మరొక ముస్లింని అవమాన పరుచుట, వధించుట మరియు అతని సొమ్ము కాజేయుట నిషిద్ధం"**. ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (తిర్మిజి 1927, దీని భావం ముస్లింలో ఉంది).

عَنْ أَبِي هُرَيْرَةَ ﵁ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيَقُلْ خَيْرًا أَوْ لِيَصْمُتْ).

**"అల్లాహ్ మరియు పరలోక దినాన్ని విశ్వసించువారు మంచి మాట మాట్లాడాలి లేదా మౌనం వహించాలి"**. అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం. (బుఖారి 6018, ముస్లిం 47).

عَنْ أَبِي الدَّرْدَاءِ ﵁ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (مَنْ رَدَّ عَنْ عِرْضِ أَخِيهِ رَدَّ اللهُ عَنْ وَجْهِهِ النَّارَ يَوْمَ الْقِيَامَةِ).

**"తన సోదరుని పరువు కాపాడుటకు ప్రయత్నించే వానిని ప్రళయదినాన అల్లాహ్ నరకం నుండి కాపాడతాడు"**. అబూ దర్దా ﵁ ఉల్లేఖనం. (తిర్మిజి 1931).

**విశేషాలు:**

1- పరోక్షనింద నిషిద్ధం. అది ఘోర పాపము. మరియు పరోక్షనిందుతునికి కఠినమైన శిక్ష గలదు.

2- ఒకరి ప్రస్తావన అతని వెనక అతను నచ్చని విధంగా చేయుటయే పరోక్షనింద. అది నిషిద్ధం. వాస్తవంగా అది అతనిలో ఉన్నప్పటికైనా.

3- పరోక్షనింద చేయువానిని అలా చేయకుండా ఆపుట విధి. పరోక్షనింద విషయాలు వినుట కూడా నిషిద్ధం. ముస్లిం సోదరుని పరువు కాపాడుటకు పోరాడించువాని ఘనత చాలా ఉంది. అల్లాహ్ అతన్ని నరకము నుండి కాపాడతాడు.

4- పరోక్షనింద మాటల ద్వారా మరియు సైగల ద్వార కూడా అవుతుంది.

## 18. సత్యం ఘనత, అసత్యం నుండి హెచ్చరిక

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ إِنَّمَا يَفْتَرِى ٱلْكَذِبَ ٱلَّذِينَ لَا يُؤْمِنُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ ۖ وَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْكَٰذِبُونَ ﴿١٠٥﴾ ﴾ (النحل 105)

**﴿అల్లాహ్ ఆయతులను విశ్వసించనివారే అబద్ధాలను కల్పిస్తున్నారు. అసలు వారే అసత్యవాదులు﴾**. (నహ్ల్ 16: 105).

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ وَكُونُوا۟ مَعَ ٱلصَّٰدِقِينَ ﴿١١٩﴾ ﴾ (التوبة 119)

**﴿విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. సత్యవంతులకు తోడ్పండి﴾**. (తౌబా 9:119).

﴿ فَلَوْ صَدَقُوا۟ ٱللَّهَ لَكَانَ خَيْرًا لَّهُمْ ﴿٢١﴾ ﴾ (محمد 21)

﴿వారు తాము అల్లాహ్‌కు చేసిన ప్రమాణాన్ని నెరవేర్చటంలో తమ నిజాయితీని నిరూపించుకొని ఉంటే, అది వారికే శ్రేయస్కరమైనదిగా ఉండేది﴾. (ముహమ్మద్ 47: 21).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنِ الْحَسَنِ بْنِ عَلِيٍّ ﷺ قَالَ: حَفِظْتُ مِنْ رَسُولِ اللهِ ﷺ: (دَعْ مَا يَرِيبُكَ إِلَى مَا لاَ يَرِيبُكَ فَإِنَّ الصِّدْقَ طُمَأْنِينَةٌ وَإِنَّ الْكَذِبَ رِيبَةٌ).

నేను ప్రవక్తతో (నేర్చుకొని) జ్ఞాపకముంచుకున్న విషయం: "సందేహమున్న దాన్ని వదిలేసి, లేని దానిని తీసుకో. సత్యంలో శాంతి ఉంది. అసత్యంలో సందేహం" అని హసన్ బిన్ అలీ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారు. (తిర్మిజి 2518).

عَنْ عَبْدِ اللهِ ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (إِنَّ الصِّدْقَ يَهْدِي إِلَى الْبِرِّ وَإِنَّ الْبِرَّ يَهْدِي إِلَى الْجَنَّةِ وَإِنَّ الرَّجُلَ لَيَصْدُقُ حَتَّى يَكُونَ صِدِّيقًا وَإِنَّ الْكَذِبَ يَهْدِي إِلَى الْفُجُورِ وَإِنَّ الْفُجُورَ يَهْدِي إِلَى النَّارِ وَإِنَّ الرَّجُلَ لَيَكْذِبُ حَتَّى يُكْتَبَ عِنْدَ اللهِ كَذَّابًا).

"నిశ్చయంగా సత్యం పుణ్యానికి మరియు పుణ్యం స్వర్గానికి దారి చూపుతుంది. ఒక వ్యక్తి సత్యాన్ని పాటిస్తూ, సత్యంగా జీవిస్తూ సత్యవంతుల్లో కలుస్తాడు. నిశ్చయంగా అబద్ధం పాపానికి, పాపం నరకానికి దారి చూపుతుంది. ఒక వ్యక్తి అబద్ధమాడుతూ, అసత్యజీవితం గడుపుతూ అసత్యవంతుల్లో లిఖించబడతాడు". ఉల్లేఖనం: అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు. (బుఖారి 6094, ముస్లిం 2607).

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو ﷺ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (أَرْبَعٌ مَنْ كُنَّ فِيهِ كَانَ مُنَافِقًا خَالِصًا وَمَنْ كَانَتْ فِيهِ خَصْلَةٌ مِنْهُنَّ كَانَتْ فِيهِ خَصْلَةٌ مِنَ النِّفَاقِ حَتَّى يَدَعَهَا

إِذَا اؤْتُمِنَ خَانَ وَإِذَا حَدَّثَ كَذَبَ وَإِذَا عَاهَدَ غَدَرَ وَإِذَا خَاصَمَ فَجَرَ).

**"ఏ వ్యక్తిలో ఈ నాలుగు గుణాలుంటాయో అతను అసలైన మునాఫిఖ్. ఒక వేళ అతనిలో వీటిలోని ఒక్క గుణం ఉన్నా అతను దాన్ని వదలనంత వరకు అతనిలో నిఫాఖ్ కు సంబంధించిన ఒక గుణం ఉన్నట్లే. ఆ నాలుగు గుణాలు ఇవి: అతన్ని నమ్మి ఏదయినా అమానతు అప్పగించినప్పుడు అతను దాన్ని కాజేస్తాడు. నోరు విప్పితే అబద్ధము పలుకుతాడు. మాటిస్తే దాన్ని నిలబెట్టుకోడు. ఎవరితోనయినా వాదులాట జరిగితే అన్యాయానికి దిగుతాడు". ఉల్లేఖనం: అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా.** (బుఖారి 34, ముస్లిం 58).

**విశేషాలు:**

1- అసత్యం నుండి హెచ్చరించబడింది. అసత్యం వంచకుల గుణం. ప్రజల మధ్య అసత్యాన్ని ప్రభలింపజేసేవారికి కఠిన శిక్ష గలదు.

2- అసత్యం పాపానికి గురి చేస్తుంది. అది నరక ప్రవేశానికి కారణమవుతుంది.

3- సత్యం ఘనత చాలా ఉంది. ప్రతి విషయంలో దాన్ని పాటించాలని ప్రోత్సహించబడింది.

4- అబద్ధం 'నిఫాఖ్' (వైరం) గుణాల్లో ఒకటి.

## 19 'తౌబా' (పశ్చాత్తాపం)

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ وَتُوبُوٓا۟ إِلَى ٱللَّهِ جَمِيعًا أَيُّهَ ٱلْمُؤْمِنُونَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴾ (النور 31)

**﴿విశ్వసించిన ప్రజలారా! మీరంతా కలసి అల్లాహ్ వైపునకు మరలి క్షమాభిక్షను వేడుకోండి. మీకు సాఫల్యం కలగవచ్చు﴾.** (నూర్ 24: 31).

﴿ يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ تُوبُوٓا۟ إِلَى ٱللَّهِ تَوْبَةً نَّصُوحًا ﴾ (التحريم 8)

﴿విశ్వాసులారా! చిత్తశుద్ధితో కూడిన పశ్చాత్తాపంతో అల్లాహ్ వైపునకు మరలండి﴾. ( తహ్రీమ్ 66: 8).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَن الأغرِ بنِ يَسارٍ ﷺ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (يَا أَيُّهَا النَّاسُ تُوبُوا إِلَى الله فَإِنِّي أَتُوبُ فِي الْيَوْمِ إِلَيْهِ مِائَةَ مَرَّةٍ).

"ప్రజలారా! (మీ పాపాల మన్నింపుకై) మీరు అల్లాహ్ పట్ల తౌబా చేయండి. నేను ఒక రోజులో 100 సార్లు తౌబా చేస్తూ ఉంటాను". ఉల్లేఖనం: అగర్ బిన్ యసార్ రజియల్లాహు అన్హు. (ముస్లిం 2702).

عَنْ أَنَسٍ ﷺ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (اللهُ أَفْرَحُ بِتَوْبَةِ عَبْدِهِ مِنْ أَحَدِكُمْ سَقَطَ عَلَى بَعِيرِهِ وَقَدْ أَضَلَّهُ فِي أَرْضٍ فَلَاةٍ).

"నీళ్ళు పచ్చిక లభించని ఎడారిలో ఒంటె తప్పిపోయిన వ్యక్తి (దాన్ని పొందిన తర్వాత ఎంత సంతోషిస్తాడో) అంతకంటే ఎక్కువ తౌబా చేయు వ్యక్తితో అల్లాహ్ సంతోషిస్తాడు". ఉల్లేఖనం: అనస్ రజియల్లాహు అన్హు. (బుఖారి 6309, ముస్లిం 2747).

عَنْ أَنَسٍ ﷺ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (كُلُّ ابْنِ آدَمَ خَطَّاءٌ وَخَيْرُ الْخَطَّائِينَ التَّوَّابُونَ).

"ప్రతి ఆదము కుమారుడు అపరాధుడే, అయితే అత్యధికంగా అల్లాహ్ వైపుకు మరలి క్షమాపణకై అర్థించేవారే మేలైన అపరాధులు". ఉల్లేఖనం: అనస్ రజియల్లాహు అన్హు. (తిర్మిజి 2499).

عَنْ ابْنِ عُمَرَ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (إِنَّ اللهَ يَقْبَلُ تَوْبَةَ الْعَبْدِ مَا لَمْ يُغَرْغِرْ).

"అల్లాహ్ తన దాసుని క్షమాపణ స్వీకరిస్తాడు. కాని అది శ్వాస చెదరక ముందు వరకే". ఉల్లేఖనం: ఇబ్ను ఉమర్ రజియల్లాహు అన్హు. (తిర్మిజి 3537).

عَنْ أَبِي مُوسَى ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (إِنَّ اللهَ عَزَّ وَجَلَّ يَبْسُطُ يَدَهُ بِاللَّيْلِ لِيَتُوبَ مُسِيءُ النَّهَارِ وَيَبْسُطُ يَدَهُ بِالنَّهَارِ لِيَتُوبَ مُسِيءُ اللَّيْلِ حَتَّى تَطْلُعَ الشَّمْسُ مِنْ مَغْرِبِهَا).

"పగలు పాపము చేసిన వ్యక్తి రాత్రి వేళ అతని వైపుకు మరలతాడని అల్లాహ్ రాత్రి వేళ తన చెయ్యి చాపుతాడు. రాత్రి పాపము చేసిన వ్యక్తి పగలు తన వైపుకు మరలతాడని అల్లాహ్ పగలు తన చెయ్యి చాపుతాడు. ఇలా సూర్యుడు పశ్చిమాన ఉదయించే వరకు జరుగుతూ ఉంటుంది". ఉల్లేఖనం: అబూ మూసా అష్అరి రజియల్లాహు అన్హు. (ముస్లిం 2759).

## విశేషాలు:

1- సర్వ పాపాల నుండి అవి ఎంత ఘోరమయినా, నిరాశ చెందకుండా ఎల్లప్పుడూ తౌబా చేస్తూ ఉండాలి. అది మానవుని శ్రేయస్సుకూ, మోక్షానికీ ముఖ్య కారణం.

2- అల్లాహ్ కారుణ్యం చాలా అధికమైనది. అందుకు తౌబా ఘనత చాలా ఉంది. మరియు తౌబా చేయువానితో అల్లాహ్ చాలా సంతోషిస్తాడు.

3- అపరాధాలు ఆదము కుమారునితో జరుగుతూ ఉంటాయి. అందుకే పశ్చాత్తాపముతో క్షమాపణ వేడుకుంటూ ఉండాలి.

## తౌబా నియమాలు:

1- తౌబా షరతుల్లో ఒకటి: శ్వాస చెదరక ముందు, ప్రాణం గొంతులో రాక ముందే చెయ్యాలి.

2- పడమర దిశ నుండి సూర్యోదయము కాకముందే తౌబా చెయ్యాలి. ఆ తరువాత ఏమీ లాభముండదు.

3- స్వచ్ఛంగా తౌబా చేసి కూడా మళ్ళీ అదే పని చేయువాని మొదటి తౌబా అంగీకరించబడుతుంది. కాని మళ్ళీ తౌబా చెయ్యాలి.

4- చేసిన తప్పు విడనాడి పశ్చాత్తాప పడి తౌబా చేసిన తరువాత తిరిగి అదే పాపం చేయకుండా స్థిరంగా ఉంటానని దృఢ సంకల్పం చేసుకోవాలి.

## 20. సలాం

**అల్లాహ్ ఆదేశం:**

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَدۡخُلُواْ بُيُوتًا غَيۡرَ بُيُوتِكُمۡ حَتَّىٰ تَسۡتَأۡنِسُواْ وَتُسَلِّمُواْ عَلَىٰٓ أَهۡلِهَاۚ ﴾ (النور 27)

﴿విశ్వసించిన ప్రజలారా! మీ ఇళ్ళల్లోకి తప్ప ఇతరుల ఇళ్ళల్లోకి ప్రవేశించకండి. ఇంటి వారి అంగీకారం పొందనంత వరకు, ఇంటి వారికి సలామ్ చేయనంత వరకు﴾. (నూర్ 24: 27).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (لَا تَدْخُلُونَ الْجَنَّةَ حَتَّى تُؤْمِنُوا وَلَا تُؤْمِنُوا حَتَّى تَحَابُّوا أَوَلَا أَدُلُّكُمْ عَلَى شَيْءٍ إِذَا فَعَلْتُمُوهُ تَحَابَبْتُمْ أَفْشُوا السَّلَامَ بَيْنَكُمْ).

"మీరు విశ్వాసులు కానంత వరకు స్వర్గంలో ప్రవేశించలేరు. పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగనంత వరకు విశ్వాసులు కాలేరు. మీరు పరస్పరం ప్రేమభావంతో మసలుకునే ఓ ఉపాయం తెలుపుమంటారా? మీ మధ్య సలాంను విస్తృతం చేసుకోండి". అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం. (ముస్లిం 54).

عَنْ عَبْدِ اللهِ بْنِ سَلَامٍ ﷺ قَالَ : سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (أَيُّهَا النَّاسُ أَفْشُوا السَّلَامَ وَأَطْعِمُوا الطَّعَامَ وَصَلُّوا وَالنَّاسُ نِيَامٌ تَدْخُلُوا الْجَنَّةَ بِسَلَامٍ).

"ప్రజలారా! సలాం విస్తృతం చేయండి. భోజనం తినిపించండి. బంధుత్వం పెంచుకోండి. ప్రజలు నిద్రించినప్పుడు మీరు నమాజు చేయండి. క్షేమశాంతిగా స్వర్గంలో ప్రవేశించండి". ఉల్లేఖనం: అబ్దుల్లాహ్ బిన్ సలాం. (తిర్మిజి 2485, ఇబ్ను మాజ 1334).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (إِذَا انْتَهَى أَحَدُكُمْ إِلَى مَجْلِسٍ فَلْيُسَلِّمْ فَإِنْ بَدَا لَهُ أَنْ يَجْلِسَ فَلْيَجْلِسْ ثُمَّ إِذَا قَامَ فَلْيُسَلِّمْ فَلَيْسَتِ الْأُولَى بِأَحَقَّ مِنَ الْآخِرَةِ).

"మీరేదయినా సమావేశంలో ప్రవేశించినప్పుడు సలాం చేయండి. కూర్చోవాలనుకుంటే కూర్చోండి. మళ్ళీ అక్కడి నుండి తిరిగి వస్తున్నప్పుడు కూడా సలాం చేయండి. (గుర్తుంచుకోండి!) మొదటి సారి చేసే సలాం, వెళ్ళేటప్పుడు చేసే సలాం కన్నా అధిక పుణ్యఫలానికి పాత్రమయింది కాదు". (అనగా తిరిగి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా సలాం చేయాలి). ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (అబూ దావూద్ 5208, తిర్మిజి 2849).

**విశేషాలు:**

1- సలాం యొక్క ఘనత. అది ప్రేమాభిమానాలు పెంచుకొని స్వర్గ ప్రవేశానికి మంచి కారణం.

2- పరిచయం ఉన్నవారు లేనివారు, అందరికీ సలాం చేయాలి. కేవలం పరిచయం ఉన్నవారికే కాదు.

3- సలాం కొరకు ధర్మమైన పదాలు: "అస్సలాము అలైకుం" మరియు "వరహ్మతుల్లాహి" అనడం పుణ్యం. మరియు "వబరకాతుహు" కూడా అధిక

పుణ్యం గలది. జవాబులో ఇవే పదాలు మరియు దీనికంటే (ధర్మమైన) మంచి పదాలు పలకాలి.

4- అవిశ్వాసులకు ముందు సలాం చేయకూడదు. వారు సలాం చేస్తే "వలలైకుం" మాత్రమే అనాలి.

5- విశ్వాసులు అవిశ్వాసులు ఒకే చోట సమావేశమై ఉంటే సలాం చేయవచ్చును.

6- కొద్ది క్షణాలు కలిసి వీడిపోయిన గాని సలాం చేసి కలుసుకోవాలి. సలాం చేసి విడిపోవాలి.

7- ఇళ్ళలో వారి అనుమతి లేనిదే పోకూడదు.

## 21. భోజనం చేయు పద్ధతులు

### ప్రవక్త ﷺ సూక్తులు:

عَنْ عَائِشَةَ ﵂ قَالَتْ: قَالَ رَسُولُ الله ﷺ: (إِذَا أَكَلَ أَحَدُكُمْ طَعَامًا فَلْيَقُلْ بِسْمِ الله فَإِنْ نَسِيَ فِي أَوَّلِهِ فَلْيَقُلْ بِسْمِ الله فِي أَوَّلِهِ وَآخِرِهِ).

"మీలోనెవరైనా భోంచేసేటప్పుడు బిస్మిల్లాహ్ అని ప్రారంభించాలి. ప్రథమంలో మరచిపోతే గుర్తొచ్చినప్పుడు బిస్మిల్లాహ్ ఫీ అవ్వలిహీ వఆఖిరిహీ అనాలి". ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం. (తిర్మిజి 1858, అబూ దావూద్ 3767).

عَنْ عُمَرَ بْنَ أَبِي سَلَمَةَ ﵁ قَالَ: قَالَ لِي رَسُولُ الله ﷺ: (سَمِّ اللهَ وَكُلْ بِيَمِينِكَ وَكُلْ مِمَّا يَلِيكَ)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఇలా ఉపదేశించారు: "బిస్మిల్లాహ్ అంటూ కుడి చెయితో (పళ్ళెములో) నీ దగ్గర ఉన్నదే తిను". ఉల్లేఖనం: ఉమర్ బిన్ అబీ సలమహ్. (బుఖారి 5376, ముస్లిం 2022).

عَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ ﵄ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (لَا يَأْكُلَنَّ أَحَدٌ مِنْكُمْ بِشِمَالِهِ وَلَا يَشْرَبَنَّ بِهَا فَإِنَّ الشَّيْطَانَ يَأْكُلُ بِشِمَالِهِ وَيَشْرَبُ بِهَا )

**"మీలోనెవరు కూడా ఎడమ చెయితో తినత్రాగ కూడదు. ఎడమ చెయితో తినుట త్రాగుట షైతాన్ అలవాటు".** ఉల్లేఖనం: అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హుమా. (ముస్లిం 2020).

عَنْ أَبِي هُرَيْرَةَ ﵁ قَالَ: (مَا عَابَ النَّبِيُّ ﷺ طَعَامًا قَطُّ إِنْ اشْتَهَاهُ أَكَلَهُ وَإِلَّا تَرَكَهُ)

ప్రవక్త సల్లల్లాహు అలైహి ఎప్పుడూ భోజనానికి వంకలు పెట్టేవారు కారు. ఇష్టముంటే తినేవారు. లేకుంటే వదిలేసేవారు అని అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి 3563, ముస్లిం 2064).

**విశేషాలు:**

1- భోజనారంభంలోనే బిస్మిల్లాహ్ అనాలి. మరచిపోయిన వారు గుర్తొచ్చి నప్పుడు (పైన తెలిపిన దుఆ) పలుకవచ్చును.

2- అకారణంగా ఎడమ చెయితో తినకూడదు. అది షైతాన్ అలవాటు. అలా తినడం నిషేధించబడినది.

3- భోజనంలో ఏదైనా లోపం ఉంటే తెలియజేయవచ్చును. కాని వంకలు పెట్ట కూడదు. ఇష్టముంటే తినాలి లేకుంటే వదిలి వేయాలి.

## 22. మలమూత్ర విసర్జన పద్ధతులు

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ ﵁ قَالَ: كَانَ النَّبِيُّ ﷺ إِذَا دَخَلَ الْخَلَاءَ قَالَ: (اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ الْخُبُثِ وَالْخَبَائِثِ).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరుగు దొడ్డికి వెళ్ళేటప్పుడు ఈ దుఆ పఠించేవారు: **అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ ఖుబుసి వల్**

ఘుఫ్రానక. (భావం: అల్లాహ్ షైతాన్ స్త్రీ పురుష దుష్ట శక్తుల బారి నుండి రక్షణ కొరకు నీ శరణు వేడుకుంటున్నాను). ఉల్లేఖనం: అనస్ రజియల్లాహు అన్హు. (బుఖారి 142, ముస్లిం 375).

عَنْ عَائِشَةَ ﷺ (أَنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا خَرَجَ مِنْ الْغَائِطِ قَالَ غُفْرَانَكَ).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరుగుదొడ్డి నుండి బైటికి వచ్చేటప్పుడు **ఘుఫ్రానక** అనేవారని ఆయిషా రజియల్లాహు అన్హా తెలిపారు. (అబూ దావూద్ 30, తిర్మిజి 7).

عَنْ جَابِرٍ ﷺ عَنْ رَسُولِ اللهِ ﷺ أَنَّهُ نَهَى أَنْ يُبَالَ فِي الْمَاءِ الرَّاكِدِ.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిలిచిన నీళ్ళల్లో మూత్రం చేయుట నివారించారని జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (ముస్లిం 281).

**విశేషాలు:**

1- ముస్లిం మలమూత్ర విసర్జనకు వెళ్ళునపుడు మరియు తిరిగి వచ్చునపుడు పైన తెలిపిన దుఆలు పఠించుట ప్రవక్త సాంప్రదాయం.

2- కాలకృత్యాలు తీర్చుకొనుటకు యడారిలో వెళ్ళినప్పుడు ప్రజల చూపులకు దూరంగా పోవాలి. ఖిబ్లా దిశలో వీపు గాని ముఖం గాని పెట్టి కూర్చోరాదు. నాలుగు గోడల మధ్యలో కూర్చున్నప్పుడు ఖిబ్లా దిశలో ఉంటే ఏమీ పాపం లేదు.

3- మలమూత్రపు తుంపరలు శరీరం, దుస్తులపై పడకుండా జాగ్రత్తగా ఉండాలి. వెంటనే పరిశుభ్రత తప్పనిసరిగా చేసుకోవాలి.

4- ఇస్లాం ఎంత సంపూర్ణమైన ధర్మం చూడండి. మలమూత్ర విసర్జన పద్ధతుల గురించి కూడా మంచి శిక్షణ ఇచ్చింది. మానవ అవసరాలకు తగిన ఏ విషయాన్ని కూడా వివరించక ఉండలేదు.

## 23. తుమ్ము, ఆవలింపు

ప్రవక్త ﷺ సూక్తులు:

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (إِنَّ اللهَ يُحِبُّ الْعُطَاسَ وَيَكْرَهُ التَّثَاؤُبَ فَإِذَا عَطَسَ فَحَمِدَ اللهَ فَحَقٌّ عَلَى كُلِّ مُسْلِمٍ سَمِعَهُ أَنْ يُشَمِّتَهُ وَأَمَّا التَّثَاؤُبُ فَإِنَّمَا هُوَ مِنْ الشَّيْطَانِ فَلْيَرُدَّهُ مَا اسْتَطَاعَ فَإِذَا قَالَ هَا ضَحِكَ مِنْهُ الشَّيْطَانُ)

"అల్లాహ్ తుమ్ముతో ఇష్టపడతాడు. ఆవలింపును అసహ్యించు కుంటాడు. గనక మీలో ఎవరైనా తుమ్మినచో అల్ హందులిల్లాహ్ అనాలి. ఇది విన్న ప్రతి ముస్లింపై యర్ హముకల్లాహ్ అని బదులివ్వడం తప్పనిసరి హక్కు. ఇక ఆవలింపు, ఇది షైతాన్ తరఫున వస్తుంది. గనక ఆవలింతువారు పూర్తి శక్తితో దాన్ని ఆపుకోవాలి. ఎందుకనగా మీలో ఎవరైనా ఆవలించినప్పుడు షైతాన్ చూసి సంబర పడతాడు". ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (బుఖారి 6223).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (إِذَا عَطَسَ أَحَدُكُمْ فَلْيَقُلْ الْحَمْدُ لِلهِ وَلْيَقُلْ لَهُ أَخُوهُ أَوْ صَاحِبُهُ يَرْحَمُكَ اللهُ فَإِذَا قَالَ لَهُ يَرْحَمُكَ اللهُ فَلْيَقُلْ يَهْدِيكُمُ اللهُ وَيُصْلِحُ بَالَكُمْ)

"మీలో ఎవరైనా తుమ్మినప్పుడు అల్ హందులిల్లాహ్, ఇది విన్నవారు యర్ హముకల్లాహ్, మళ్ళీ తుమ్మినవారు యహ్ దీకుముల్లాహ్ వ యుస్లిహు బాలకుం అనాలి". అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం. (బుఖారి 6224).

عَنْ أَبِي مُوسَى ﷺ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (إِذَا عَطَسَ أَحَدُكُمْ فَحَمِدَ اللهَ فَشَمِّتُوهُ فَإِنْ لَمْ يَحْمَدِ اللهَ فَلَا تُشَمِّتُوهُ).

**"తుమ్మిన వ్యక్తి అల్ హందులిల్లాహ్ అన్నప్పుడే మీరు యర్ హముకల్లాహ్ అనండి. అతడు అల్ హందులిల్లాహ్ అనకున్నట్లయితే మీరు జవాబివ్వకండి"** అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పగా నేను విన్నాను అని అబూ మూసా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (ముస్లిం 2992).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ النَّبِيَّ ﷺ (كَانَ إِذَا عَطَسَ غَطَّى وَجْهَهُ بِيَدِهِ أَوْ بِثَوْبِهِ وَغَضَّ بِهَا صَوْتَهُ).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తుమ్మినప్పుడు చెయిని లేక చేతి రూమాలును మూతి మీద పెట్టుకొని, చాలా తక్కువ స్వరంతో తుమ్మేవారు అని అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (తిర్మిజి 2745, అబూ దావూద్ 5029).

### విశేషాలు:

1- తుమ్మిన వ్యక్తి అల్ హందులిల్లాహ్ అన్నది విన్నవారు యర్ హముకల్లాహ్ అనుట పుణ్యం.

2- అల్ హందులిల్లాహ్ అనకున్నట్లయితే జవాబివ్వనవసరం లేదు.

3- ఆవలింపునాపడం చాలా మంచిది.

4- ఆవలింపును ఆపలేని స్థితిలో చెయి అడ్డం పెట్టుకొనుట మంచిది.

5- తుమ్మేటప్పుడు చెయి, దస్తీ లేక రూమాలు ఏదైనా అడ్డం పెట్టుకోవాలి.

6- తుమ్మినప్పుడు, ఆవలించినప్పుడు తక్కువ శబ్దం రానివ్వాలి. ఘనంగా తుమ్ముట అసహ్యమేర్పడును.

## 24. కుక్కను పెంచడం

ప్రవక్త ﷺ సూక్తులు:

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (مَنْ اتَّخَذَ كَلْبًا إِلَّا كَلْبَ مَاشِيَةٍ أَوْ

صَيْدٍ أَوْ زَرْعٍ انْتَقَصَ مِنْ أَجْرِهِ كُلَّ يَوْمٍ قِيرَاطٌ). وفي رواية: (قيراطان).

**"మేకల మంద, తోట భద్రత మరియు వేటకు తప్ప వేరే ఉద్దేశ్యంతో కుక్కను పెంచేవారి పుణ్యాలలో రోజుకొక ఖీరాత్ పుణ్యాలు తగ్గుతూ ఉంటాయి"**. మరో ఉల్లేఖనంలో **"రెండు ఖీరాతులు"** అని ఉంది. (ఒక్క ఖీరాత్ ఒక ఉహుద్ పర్వతానికి సమానం). అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం. (ముస్లిం 1575, బుఖారి 2322).

(إِذَا وَلَغَ الْكَلْبُ فِي الْإِنَاءِ فَاغْسِلُوهُ سَبْعَ مَرَّاتٍ وَعَفِّرُوهُ الثَّامِنَةَ فِي التُّرَابِ).

**"కుక్క మీలోనెవరి పళ్ళములోనైన మూతి పెడితే దాన్ని ఏడు సార్లు కడిగి ఎనిమిదవ సారి మట్టితో కడగండి"**. ఉల్లేఖనం: అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ రజియల్లాహు అన్హు. (ముస్లిం 280).

**విశేషాలు:**

1- కుక్కను పెంచడం, సాదడం నిషేధం. కాని తోట, మేకల భద్రత మరియు వేట కుక్క తప్ప.

2- కుక్కల నుండి దూరంగానే ఉండాలి.

3- కుక్క ఎందులోనైతే మూతి పెట్టినదో, అది అపరిశుభ్రం. గనక దాన్ని ఏడు సార్లు నీళ్ళతో మరియు ఒక్క సారి మట్టితో కడగాలి.

## 25. అల్లాహ్ యొక్క జిక్ర్ (స్మరణ)

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ وَٱذْكُرُوا۟ ٱللَّهَ كَثِيرًا لَّعَلَّكُمْ تُفْلِحُونَ ﴾ (الجمعة 10)

**﴾మీరు జయము పొందుటకు అల్లాహ్ ను చాల స్మరింపుము﴿**. (సూరె జుముఅ: 62: 10).

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱذْكُرُوا۟ ٱللَّهَ ذِكْرًا كَثِيرًا ۝ وَسَبِّحُوهُ بُكْرَةً وَأَصِيلًا ۝ ﴾
(الأحزاب 41-42)

﴿ఓ విశ్వాసులారా! మీరు చాల ఎక్కువగా అల్లాహ్ ను స్మరించండి. మరియు మీరు ఉదయం సాయంకాలం అతని పవిత్రతను కొనియాడండి﴾. (సూరె అహ్'జాబ్ 33: 41,42).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي مُوسَى ﷺ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: (مَثَلُ الَّذِي يَذْكُرُ رَبَّهُ وَالَّذِي لَا يَذْكُرُ رَبَّهُ مَثَلُ الْحَيِّ وَالْمَيِّتِ).

"అల్లాహ్ ను ధ్యానించు వారి మరియు ధ్యానించని వారి ఉదాహరణ జీవి, నిర్జీవి లాంటిది". ఉల్లేఖనం: అబూ మూసా రజియల్లాహు అన్హు. (బుఖారి 6407, ముస్లిం 779).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (كَلِمَتَانِ خَفِيفَتَانِ عَلَى اللِّسَانِ ثَقِيلَتَانِ فِي الْمِيزَانِ حَبِيبَتَانِ إِلَى الرَّحْمَنِ سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ سُبْحَانَ اللهِ الْعَظِيمِ).

"నాలుక పై (ఉచ్ఛరించుటకు) సులువుగా, తూకంలో బరువుగా మరియు రహ్మాన్ కు ప్రీతికరమైనవి రెండు పదాలు. అవి: సుబ్ హానల్లాహి వబిహందిహీ సుబ్ హానల్లాహిల్ అజీం". ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (బుఖారి 6682, ముస్లిం 2694).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (لَأَنْ أَقُولَ سُبْحَانَ اللهِ وَالْحَمْدُ للهِ وَلَا إِلَهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ أَحَبُّ إِلَيَّ مِمَّا طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ).

"సూర్యుని కాంతి ఎంతటిపైనైతే పడుతుందో అంతటికన్నా "సుబ్ హానల్లాహి వల్ హందులిల్లాహి వలాఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్" అనడం,

స్మరించడం నాకు చాలా ఇష్టమైనది". ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (ముస్లిం 2695).

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ ﷺ يَقُولُ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: (أَفْضَلُ الذِّكْرِ لَا إِلَهَ إِلَّا اللهُ).

**"అల్లాహ్ స్మరణల్లో చాలా ఘనత గలది లాఇలాహ ఇల్లల్లాహ్"**. అని ప్రవక్త చెప్పగా నేను విన్నాను అని జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (తిర్మిజి 3383, ఇబ్ను మాజ 3800).

## కొన్ని దుఆలు:

### A. పడుకునే ముందు

بِاسْمِكَ اللَّهُمَّ أَمُوتُ وَأَحْيَا

**బిస్మికల్లాహుమ్మ అమూతు వ అహ్ యా**. (బుఖారి 6324). [భావం: అల్లాహ్ నేను నీ నామ స్మరణంతోనే మృత్యువు ఒడిలో ఒదిగి పోతాను. నీ పేరు పలుకుతూ బ్రతికి లేస్తాను].

### B. నిద్ర నుండి మేల్కొని

الْحَمْدُ للهِ الَّذِي أَحْيَانَا بَعْدَ مَا أَمَاتَنَا وَإِلَيْهِ النُّشُورُ

**అల్ హందులిల్లాహిల్లజీ అహ్ యానా బఅ్ద మా అమాతనా వఇలైహిన్ నుషూర్**. (బుఖారి 6324). [భావం: సర్వ స్తోత్రములకు అర్హుడైన ఆ అల్లాహ్ యే మమ్మల్ని నిర్జీవావస్తకు గురి జేసి తిరిగి జీవం పోసినవాడు. ఆయన సమక్షంలోనే మేము తిరిగి లేచి నిలబడవలసిన వారము].

### C. వాహానము ఎక్కినప్పుడు

بِسْمِ اللهِ الْحَمْدُ للهِ سُبْحَانَ الَّذِي سَخَّرَ لَنَا هَذَا وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ وَإِنَّا إِلَى رَبِّنَا لَمُنْقَلِبُونَ

**బిస్మిల్లాహ్, అల్ హందులిల్లాహ్, సుబ్ హానల్లజీ సఖ్ఖరలనా హాజా వమా కున్నా లహూ ముఖ్రినీన్, వఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన్.** (అహ్మద్ 1/97. ముస్లిం 1342.). [భావం: అల్లాహ్ పేరుతో, సర్వస్తోత్రములు అల్లాహ్‌కే, ఆయన అతి పవిత్రుడు. ఆయనే ఈ వాహనమును మా ఆధీనంలో చేశాడు. లేకపోతే మేము దీన్ని ఆధీన పరుచుకోలేక పోయేవారము. నిశ్చయంగా మేము మా ప్రభువు వైపునకు మరలవలసిన వారలము].

**D. గమ్యస్థానం చేరుకున్నప్పుడు**

أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ

**అఊజు బికలిమాతిల్లాహిత్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్.** (ముస్లిం 2708). [భావం: సృష్టిలో ఉన్న సర్వ కీడుల నుండి నేను అల్లాహ్ యొక్క సంపూర్ణ వచనాల శరణు వేడుతున్నాను].

**E. వుజూకు ముందు** బిస్మిల్లాహ్ అనాలి.

**F. వుజూ తర్వాత**

أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

**అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లాషరీక లహూ వఅష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వరసూలుహు.** (ముస్లిం 234). [భావం: అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరు ఆరాధనకు అర్హులు కానేకారని, ఆయన అద్వితీయుడు, ఆయనకు ఎవరు సాటి లేరని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ దాసుడు మరియు ఆయన ప్రవక్త అని నేను సాక్ష్యమిచ్చుచున్నాను].

**G. ఇంటి నుండి వెళ్ళినప్పుడు**

بِسْمِ اللهِ تَوَكَّلْتُ عَلَى اللهِ لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ

**బిస్మిల్లాహి తవక్కల్తు అలల్లాహి లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్.** (అబూ దావూద్ 5095, తిర్మిజి 3426). [భావం: అల్లాహ్ పేరుతో మరియు ఆయనపై నమ్మకంతోనే నేను (బైటికి వచ్చాను). పాపానికి దూరంగా ఉండే శక్తిని, సదాచరణకు సద్బుద్ధినీ ప్రసాదించేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే].

## H. ఇంట్లో ప్రవేశించినప్పుడు

بِسْمِ اللهِ وَلَـجْنَا وَبِسْمِ اللهِ خَرَجْنَا وَعَلَى اللهِ رَبِّنَا تَوَكَّلْنَا

**బిస్మిల్లాహి వలజ్నా వ బిస్మిల్లాహి ఖరజ్నా వఅలల్లాహి రబ్బినా తవక్కల్నా.** (అబూ దావూద్ 5096). [భావం: అల్లాహ్ నామముతోనే ప్రవేశించాము. అల్లాహ్ నామముతోనే బైటికి వచ్చాము. మా పోషకుడైన అల్లాహ్ పైనే మా నమ్మకం].

## I. ప్రవక్త ﷺ పై దరూద్

اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ اللَّهُمَّ بَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ

**అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదివ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదివ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్ త అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్.** (బుఖారి 3370). [భావం: అల్లాహ్ నీవు ఇబ్రాహీంను, వారి కుటుంబీకులను కరుణించినట్లు ముహమ్మద్ మరియు వారి కుటుంబీకులను కరుణించు. నిశ్చయంగా నీవు స్తోత్రాలకు అర్హునివి. ఘనుడివి. ఓ అల్లాహ్ నీవు ఇబ్రాహీం, వారి కుటుంబీకులకు శుభాలు దయ చేసినట్లు ముహమ్మద్, వారి కుటుంబీకులకు శుభాలు దయ చేయుము. నిశ్చయంగా నీవు స్తోత్రాలకు అర్హునివి. ఘనుడివి].

**J. ఉదయం**

اللَّهُمَّ بِكَ أَصْبَحْنَا وَبِكَ أَمْسَيْنَا وَبِكَ نَحْيَا وَبِكَ نَمُوتُ وَإِلَيْكَ النُّشُورُ

**అల్లాహుమ్మ బిక అస్బహ్నా వబిక అమ్ సైనా వబిక నహ్ యా వబిక నమూతు వఇలైకన్నుషూర్.** (అబూ దావూద్ 5068). [భావం: అల్లాహ్! నీ సహకారంతోనే ప్రాతఃకాలానికి చేరాము. నీ సహాయముతోనే సాయంత్రానికి చేరాము. నీ దయతోనే జీవిస్తున్నాము. నీ ఆజ్ఞ అయితేనే మరణిస్తాము. చివరికి నీ వద్దకే హాజరవుతాము].

**K. సాయంకాలం**

اللَّهُمَّ بِكَ أَمْسَيْنَا وَبِكَ نَحْيَا وَبِكَ نَمُوتُ وَإِلَيْكَ النُّشُورُ

**అల్లాహుమ్మ బిక అమ్ సైనా వబిక అస్బహ్నా వబిక నహ్ యా వబిక నమూతు వఇలైకన్నుషూర్.** (అబూ దావూద్ 5068). [భావం: అల్లాహ్! నీ సహకారంతోనే సాయంత్రానికి చేరాము. నీ సహాయముతోనే ప్రాతఃకాలానికి చేరాము. నీ దయతోనే జీవిస్తున్నాము. నీ ఆజ్ఞ అయితేనే మరణిస్తాము. చివరికి నీ వద్దకే హాజరవుతాము].

## 26. స్నేహం

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ ٱلْأَخِلَّآءُ يَوْمَئِذٍۭ بَعْضُهُمْ لِبَعْضٍ عَدُوٌّ إِلَّا ٱلْمُتَّقِينَ ﴾ (الزخرف 67)

**﴾ఆ దినం వచ్చినప్పుడు స్నేహితులందరూ ఒకరికొకరు శత్రువులైపోతారు. -భయభక్తులు కలవారు తప్ప -﴿.** (సూరె జుఖ్రుఫ్ 43: 67).

﴿ وَيَوْمَ يَعَضُّ ٱلظَّالِمُ عَلَىٰ يَدَيْهِ يَقُولُ يَٰلَيْتَنِي ٱتَّخَذْتُ مَعَ ٱلرَّسُولِ سَبِيلًا ﴿٢٧﴾ يَٰوَيْلَتَىٰ لَيْتَنِي لَمْ أَتَّخِذْ فُلَانًا خَلِيلًا ﴿٢٨﴾ لَّقَدْ أَضَلَّنِي عَنِ ٱلذِّكْرِ بَعْدَ إِذْ جَآءَنِي ۗ وَكَانَ ٱلشَّيْطَٰنُ لِلْإِنسَٰنِ خَذُولًا ﴿٢٩﴾ ﴾ (الفرقان 27-29)

﴿దుర్మార్గపు మానవుడు తన చేతులను కొరుక్కుంటూ ఇలా అంటాడు, "అయ్యో నేను దైవప్రవక్తకు తోడుగా ఉంటే ఎంత బాగుండేది! అయ్యో నా దౌర్భాగ్యం! నేను ఫలానా వ్యక్తితో స్నేహం చేయకుండా ఉంటే ఎంత బాగుండేది! అతడి మాయలో పడి నేను నా వద్దకు వచ్చిన హితబోధను స్వీకరించలేదు. షైతాను మానవుని విషయంలో నమ్మకద్రోహి అని తేలిపోయింది"﴾. (సూరె ఫుర్ ఖాన్ 25: 27-29).

﴿ فَأَقْبَلَ بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَسَآءَلُونَ ﴿٥٠﴾ قَالَ قَآئِلٌ مِّنْهُمْ إِنِّي كَانَ لِي قَرِينٌ ﴿٥١﴾ يَقُولُ أَءِنَّكَ لَمِنَ ٱلْمُصَدِّقِينَ ﴿٥٢﴾ أَءِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَعِظَٰمًا أَءِنَّا لَمَدِينُونَ ﴿٥٣﴾ قَالَ هَلْ أَنتُم مُّطَّلِعُونَ ﴿٥٤﴾ فَٱطَّلَعَ فَرَءَاهُ فِي سَوَآءِ ٱلْجَحِيمِ ﴿٥٥﴾ قَالَ تَٱللَّهِ إِن كِدتَّ لَتُرْدِينِ ﴿٥٦﴾ وَلَوْلَا نِعْمَةُ رَبِّي لَكُنتُ مِنَ ٱلْمُحْضَرِينَ ﴿٥٧﴾ ﴾ (الصافات 50-57)

﴿తరువాత వారు ఒకరి వైపున కొకరు తిరిగి పరిస్థితులను గురించి పరస్పరం అడిగి తెలుసుకుంటారు. వారిలో ఒకడు ఇలా అంటాడు: ప్రపంచంలో నాకు ఒక మిత్రుడు ఉండేవాడు. అతను నాతో ఇలా అంటూండేవాడు, నీవు కూడా ధృవీకరించే వారిలో చేరిపోయావా? మనం చనిపోయి, మట్టిగా మారి, అస్థిపంజరంగా మిగిలిపోయినపుడు నిజంగానే మనకు ప్రతిఫలమూ, శిక్షా అనేవి ఉంటాయా? ఇప్పుడతను ఎక్కడున్నాడో, మీరు చూడదలచుకున్నారా? ఇలా చెప్పి అతను తొంగి చూడగానే, అతనికి నరకంలోని ఒక అగాధంలో అతను కనిపిస్తాడు. అప్పుడు అతన్ని సంబోధిస్తూ ఇలా అంటాడు: అల్లాహ్ సాక్షిగా! నీవు నన్ను సర్వ నాశనం చేసి ఉండేవాడివి.

నా ప్రభువు అనుగ్రహం లేకపోయి ఉంటే, ఈ రోజు నేను కూడా పట్టుబడి వచ్చిన వారిలో ఒకడినై ఉండేవాణ్ణి﴿. (సూరె సాఫ్ఫాత్ 37: 50-57).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (الرَّجُلُ عَلَى دِينِ خَلِيلِهِ فَلْيَنْظُرْ أَحَدُكُمْ مَنْ يُخَالِلُ).

**"మనిషి తన స్నేహితుని ధర్మాన్ని అనుసరిస్తాడు. అందుకని తాను స్నేహం చేస్తున్న వారిని గురించి ఆలోచించుకొని మరీ స్నేహం చేయాలి".** ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహుఅన్హు. (అబూ దావూద్ 4833, తిర్మిజి 2378).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (سَبْعَةٌ يُظِلُّهُمْ اللهُ فِي ظِلِّهِ يَوْمَ لَا ظِلَّ إِلَّا ظِلُّهُ...وَرَجُلَانِ تَحَابَّا فِي اللهِ اجْتَمَعَا عَلَيْهِ وَتَفَرَّقَا عَلَيْهِ ...).

**"ఏ రోజు అల్లాహ్ నీడ తప్ప వేరే నీడ లభ్యం కాదో ఆ రోజు అల్లాహ్ ఏడు రకాల మనుషులకు తన నీడలో ఆశ్రయమిస్తాడు. అందులో వీరు కూడా: అల్లాహ్ మరియు ఆయన ధర్మం కొరకు మాత్రమే మైత్రి ప్రేమాభిమానాలు గల ఇద్దరు వ్యక్తులు; వారు అల్లాహ్ కొరకే కలుసుకుంటారు. మరియు అల్లాహ్ కొరకే వేరౌతారు".** ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (బుఖారి 660, ముస్లిం 1031).

## విశేషాలు

1- ప్రతి మనిషికి మిత్రుడు అవసరం. అలాంటప్పుడు సద్వర్తనగల మరియు మంచిని బోధించి ధర్మమునకు సహాయపడు వానితో స్నేహం చేయాలి. చెడు వైపునకు, పాపానికి మరియు అల్లాహ్ తిరస్కారానికి గురి చేసే దారి చూపు అధర్మ మిత్రుడు, మిత్రుడు కాడు శత్రుడు.

2- ధర్మము నుండి దూరము చేయు అల్లాహ్ ఆజ్ఞను పాటించనివ్వని అవిశ్వాస స్నేహం నుండి దూరముండాలి.

## 27. ఓపిక, సహనం

**అల్లాహ్ ఆదేశాలు:**

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱصۡبِرُواْ وَصَابِرُواْ ﴾ (آل عمران 200)

﴾విశ్వాసులారా! సహనం కలిగి మెలగండి, (మిథ్యావాదులకు ప్రతిగా) స్థైర్యాన్ని చూపండి. (సత్యసేవకై) నడుం బిగించి నిలువండి﴿. (ఆలె ఇమ్రాన్ 3: 200).

﴿ وَلَنَبۡلُوَنَّكُم بِشَيۡءٍ مِّنَ ٱلۡخَوۡفِ وَٱلۡجُوعِ وَنَقۡصٍ مِّنَ ٱلۡأَمۡوَٰلِ وَٱلۡأَنفُسِ وَٱلثَّمَرَٰتِۗ وَبَشِّرِ ٱلصَّٰبِرِينَ ﴾ (البقرة 155)

﴾మేము మిమ్మల్ని భయప్రమాదాలకు, ఆకలి బాధకు, ధనప్రాణాల నష్టాలకు మరియు ఆదాయాల కొరతలకు గురి చేసి తప్పక పరీక్షిస్తాము. ఈ పరిస్థితులలో సహనం వహించేవారికి శుభవార్తనందజేయి﴿. (బఖర 2: 155).

**ప్రవక్త ﷺ సూక్తులు:**

عَنْ صُهَيْبٍ ﷺ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (عَجَبًا لِأَمْرِ الْمُؤْمِنِ إِنَّ أَمْرَهُ كُلَّهُ خَيْرٌ وَلَيْسَ ذَاكَ لِأَحَدٍ إِلَّا لِلْمُؤْمِنِ إِنْ أَصَابَتْهُ سَرَّاءُ شَكَرَ فَكَانَ خَيْرًا لَهُ وَإِنْ أَصَابَتْهُ ضَرَّاءُ صَبَرَ فَكَانَ خَيْرًا لَهُ).

"విశ్వాసుని వ్యవహారం కూడా వింతయినది. అతను ఏ స్థితిలో ఉన్నా తద్వార శుభాన్నే సేకరిస్తాడు. అతను సుఖ సంపన్నతలు వరించినప్పుడు కృతజ్ఞతతో మెలుగుతాడు. అది అతనికి మేలును చేకూరుస్తుంది. వ్యాధి వ్యధలకు గురై

నప్పుడు వాటిని సహనంతో ఎదుర్కొంటాడు. అది అతనికి శుభప్రద మవుతుంది". ఉల్లేఖనం: సుహైబ్ రజియల్లాహు అన్హు. (ముస్లిం 2999).

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ ﷺ قَالَ: سَمِعْتُ النَّبِيَّ ﷺ يَقُولُ: (إِنَّ اللهَ قَالَ إِذَا ابْتَلَيْتُ عَبْدِي بِحَبِيبَتَيْهِ فَصَبَرَ عَوَّضْتُهُ مِنْهُمَا الْجَنَّةَ).

అల్లాహ్ చెప్పాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పగా నేను విన్నాను అని అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "నేను నా దాసున్ని అతనికి ప్రియమైన వాటితో పరీక్షించినప్పుడు అతడు సహనం వహిస్తే నేను అతనికి దానికి బదులుగా స్వర్గం ప్రసాదిస్తాను". (బుఖారి 5653).

وَعَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (مَا يُصِيبُ الْمُسْلِمَ مِنْ نَصَبٍ وَلَا وَصَبٍ وَلَا هَمٍّ وَلَا حُزْنٍ وَلَا أَذًى وَلَا غَمٍّ حَتَّى الشَّوْكَةِ يُشَاكُهَا إِلَّا كَفَّرَ اللهُ بِهَا مِنْ خَطَايَاهُ).

"ఒక ముస్లిం మానసిక వ్యధకూ లేదా అనారోగ్యానికి లేదా ఏదయినా కష్టానికి, దుఃఖానికి గురయి దాన్ని ఓరిమితో సహించినట్లయితే దానికి ప్రతిఫలంగా అల్లాహ్ అతని తప్పులను మన్నిస్తాడు. కడకు అతనికి ఒక ముళ్ళు గుచ్చుకున్నా అది అతని పాప విమోచనానికి కారణ భూతమవుతుంది". (బుఖారి 5642, ముస్లిం 2573).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (مَا يَزَالُ الْبَلَاءُ بِالْمُؤْمِنِ وَالْمُؤْمِنَةِ فِي نَفْسِهِ وَوَلَدِهِ وَمَالِهِ حَتَّى يَلْقَى اللهَ وَمَا عَلَيْهِ خَطِيئَةٌ).

"విశ్వాసులయిన స్త్రీ పురుషులపై అప్పుడప్పుడు పరీక్ష సమయాలు ఆసన్నమవుతూ ఉంటాయి. ఒక్కోసారి స్వయంగా అతనికి, మరోసారి అతని సంతానానికి, ఇంకొకసారి అతని సంపదకి ఈ ఆపదలు వాటిల్లుతాయి.

**చివరకు అతను అల్లాహ్ ను కలుసుకున్నప్పుడు అతని (కర్మపత్రంలో) ఏలాంటి పాపముండదు".** ఉల్లేఖనం: అబూ హురైర రజియల్లాహు అన్హు. (తిర్మిజి 2399).

**విశేషాలు:**

1- ప్రతి విషయంలో ఓపిక వహించాలని మరియు సహనానికి వ్యతిరేకం చేసి (అల్లాహ్ కోపానికి గురి కాకూడదని) ప్రోత్సహించబడింది. మరియు అసహనానికి గురి కాకూడదని హెచ్చరించబడింది. ఎందుకనగా పరీక్ష (బాధ) కాలములో లభించే పుణ్యాలు కూడా వ్యర్థమయి పోతాయి.

2- ముస్లింపై ఏ కష్టము వచ్చినా, దానితో అతని పాపాలు తగ్గుతాయి.

3- ఓపిక విషయాలలో సత్కార్యములు ఓపికతో చేయుట మరియు పాపాలు చేయకుండా సహనం వహించుట అతి గొప్ప విషయం.

4- అల్లాహ్ సర్వం తెలియువాడు, వివేచనాపరుడు. తన దాసుల మేలు కొరకు ఏది బాగుంటుందనేది అతనికి బాగా తెలుసు. కాబట్టి ఏ పరిస్థితిలో నున్నా సంతోషముతో ఉండాలి.

..........